

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్

16వ పేజీలో...



# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 27, అక్టోబర్ 2023 16 పేజీలు



## ఐటీసీ కూపన్ పట్టు..

# క్రాకర్స్ బాక్స్ కొట్టు..!

- అనుమతులు నిల్ .. నిల్వలు ఫుల్
- బహిరంగంగా అక్రమ క్రాకర్స్ వ్యాపారం
- జనావాసాల మధ్య భారీ మందుగుండు సామాగ్రి నిల్వలు
- గత సంవత్సరం విస్ఫోటనం జరిగిన ప్రాంతంలోనే భారీ నిల్వలు
- గిఫ్ట్ బాక్స్ కథ వెనుక రహస్యం ఏమిటి ?
- సేఫ్టీ అనుమతులు తప్ప.. అక్రమ నిల్వలతో తనకు సంబంధం లేదంటున్న అగ్నిమాపక అధికారి
- అక్రమ నిల్వలపై సమాచారం లేదంటున్న స్థానిక ఎస్సై

భద్రాచలం(సారపాక), ప్రభాతవార్త :

ప్రముఖ పారిశ్రామిక ప్రాంతం అయిన సారపాక గ్రామపంచాయతీలో జనావాసాల మధ్య భారీ స్థాయిలో దీపావళి మందుగుండు సామాగ్రి నిల్వ ఉంచి ఐటీసీ ఉద్యోగులకు విక్రయిస్తున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. దీపావళికు 15 రోజుల ముందు నుండే ఎటువంటి అనుమతులు లేని ఒక వ్యక్తి ఇంటి వద్ద నిల్వ ఉంచి ఉద్యోగస్తులకు కూపన్‌లు పంపిణీ చేసి తద్వారా క్రాకర్స్ బాక్స్‌ను తీసుకోవాల్సిందిగా నోటీసు బోర్డులో ఆదేశాలు జారీ చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

8లో...

# పాలేరుతో ప్రారంభం



ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ శుక్రవారం పాలేరు నియోజకవర్గానికి రానున్నారు. జిల్లాలో ప్రప్రథమంగా పాలేరు నుండే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని జీళ్లచెరువు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జరుగనున్న ఈ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభ విజయవంతానికి గాను గత వారం రోజులుగా స్థానిక ఎమ్మెల్యే, పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ



2లో...

**జీళ్లచెరువులో నేడు కేసీఆర్ సభ ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు పూర్తి**






## పతి గెలుపు కోసం సతి విస్తృత ప్రచారం

**-బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టోను ప్రజలకు వివరించిన పువ్వాడ వసంతలక్ష్మి**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ పువ్వాడ అజయ్‌కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ గెలుపే లక్ష్యంగా ఖమ్మం నగరం 17వ డివిజన్ కార్పొరేటర్ ధనాల రాధ, నాయకుడు ధనాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంత్రి సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వద్దెల్లి లెనిన్, వీ.వెంకటరమణ, వై.ఉమాపతి, నర్సయ్య, వెంకన్న, నాగరాజు, మనోహర్, శ్రీను, సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇంచార్జ్ కొల్లు పద్మ ,నగర బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా పాల్గొన్నారు.

## నేను పనివాడిని .. పగ వాడిని కాదు..

**-గడిచిన 75 ఏళ్ళ చరిత్రలో ఖమ్మంకు ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏనాడైనా వచ్చిందా**
**-ప్రజలు నాటి ఖమ్మంను నేడు పోల్చుకోవాలి**
**-రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : నేను ఖమ్మం నగరాభివృద్ధిని కాంక్షించే వాడిని కాబట్టే ఇంత అభివృద్ధి చేయగలిగాలనని, నేను పని వాడిని కానీ పగవాడిని కాదని రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని శ్రీరక్షా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ఖమ్మం వైద్య రంగానికి హబ్‌గా మారిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో వైద్యం అద్భుతంగా అందుతుందని అన్నారు. గడిచిన 75 ఏళ్ళ చరిత్రలో ఖమ్మంకు ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏనాడైనా వచ్చిందా గమనించాలని అన్నారు. ఒకప్పుడు అధునాతన వైద్యం కోసం ప్రతి నిత్యం అంబులెన్స్‌లు హైద్రాబాద్‌కు తరలివెళ్ళేవి అని, కానీ నేడు వివిధ జిల్లా నుండి ఖమ్మంకు వచ్చే పరిస్థితులు ఇక్కడ కల్పించమని అన్నారు. ఖమ్మం నగరం ఏ మేరకు అభివృద్ధి చెందిందో మీ అందరికి తెలుసు అని, నాటి ఖమ్మంను నేడు పోల్చుకోవాలని సూచించారు. ఇక్కడ ప్రజలకు కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అభివృద్ధి మాత్రమే చేశామని, ఎవ్వరూ నుండి ఏమి ఆశించలేదని, మెరుగైన సౌకర్యాలు కల్పించానని అన్నారు. డా.గొంగుర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఐఎంఏ అధ్యక్షుడు డా.కంభంపాటి నారాయణరావు, డా.హరిప్రసాద్, డా.తేజ్‌కుమార్, డా.శ్రావణి, డా.మానస, డా.సతీష్, డా.పెద్దిరెడ్డి సురేందర్‌రెడ్డి, డా.భాగం కిషన్‌రావు, డా.అల్తాఫ్ మల్లికార్జున్, డా.రాఘవేంద్ర, డా.గార్లపాటి వెంకటేష్ ,ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏడుకొండలు, సిబ్బంది వేణు, వినయ్, సంధ్య, వనజ, పద్మ, లావణ్య, మధు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరుతో ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ శుక్రవారం పాలేరు నియోజకవర్గానికి రానున్నారు. జిల్లాలో ప్రప్రథమంగా పాలేరు నుండే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని జీళ్లచెరువు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జరుగనున్న ఈ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభ విజయవంతానికి గాను గత వారం రోజులుగా స్థానిక ఎమ్మెల్యే, పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా భారీ జన సమీకరణకు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వంపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడక ముందే సీఎం సభ ద్వారా ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని కందాళ భావిస్తున్నారు.

## పాలేరు ప్రజల కాళ్ళు కడుగుతా అన్న హామీ ఏమైంది

**-ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే సరైన బుద్ధి చెపుతారు**
**-బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



ఖమ్మం నగరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో టూ టౌన్ పరిధిలోని డివిజన్‌లో బూత్ లెవెల్ కమిటీ సమావేశంలో ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఇక్కడ పెద్ద మనిషి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, పాలేరు ప్రజల కాళ్ళు కడుగుతా అని, తిరిగి తిరిగి ఇప్పుడు కొత్తగా ఖమ్మం ప్రజల కాళ్ళు కడుగుతా అని కొత్త రాగం ఎత్తుకోవడం విచిత్రంగా ఉందన్నారు. ఢిల్లీ నుండి గల్లీ దాక ఏ సర్వే తీసుకున్నా బీఆర్ఎస్ పార్టీయే గెలుస్తుందని రిపోర్ట్ ఉందని, అందులో మనం ఉండాలి అంటే ప్రతి నాయకుడు, కార్యకర్తలు మీమీ డివిజన్‌లో కథనరంగంలోకి దిగాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానున్నదని, ఎవరెన్ని ప్రజలోభాలకు గురిచేసినా మన విజయాన్ని అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఏఎంసీ ఛైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్ మోతారపు శ్రావణి, పగడాల శ్రీవిద్యా, రాపర్తి శరత్, భీరెడ్డి నాగచంద్రారెడ్డి, సుధాకర్, జక్కుల లక్ష్మయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, పలెపు వెంకటరమణ, పైడిపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## సీఎస్ఐ పాఠశాలకు బ్లాక్ బోర్డ్ వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సీఎస్ఐ పాఠశాలకు కొమరం సరోజిని, శ్రీనివాసరావు దంపతులు బ్లాక్‌బోర్డును వితరణగా ఇచ్చారు. దుమ్ముగూడెం జడ్పీఎస్ఎస్‌లో తెలుగు టీచర్‌గా పనిచేస్తున్న ఆ దంపతులు సుమారు రూ.3వేల విలువ గల బ్లాక్ బోర్డును పాఠశాల హెచ్.ఎం.యేసురత్నం, గ్రామస్తులు షేక్ హుస్సేన్ అహ్మద్, మంగరాజు సమక్షంలో అందించారు. దుమ్ముగూడెంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.10లక్షలు వెచ్చించి పాఠశాల భవనాన్ని పునఃనిర్మించారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా బ్లాక్ బోర్డును అందించిన ఉపాధ్యాయ దంపతులకు పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## అచ్యుతాపురం పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురం ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు ఏ.జే.ప్రభాకర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. 31 మంది విద్యార్థులకు సీఎం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా ఇడ్లీ టిఫిన్‌ను అందించారు.

# నిత్యాన్నదానానికి, గోశాల నిర్మాణానికి విరాళం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి భద్రాచలం వాస్తవ్యులు చక్క సాయి సుహారిక రూ.50వేలు, గోశాల నిర్మాణం నిమిత్తం రూ.50వేలు విరాళంగా అందజేశారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈమె ముందుగా ఈ విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ గావించారు.

## చిన్నఅరుణాచలంలో అన్నదానానికి రూ.1లక్ష విరాళం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలంలో నిత్యాన్నదాన ప్రసాద కార్యక్రమానికి సారపాక వాస్తవ్యులు జలగం మధుసూదన్‌రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు జలగం చంద్రశేఖర్, కళ్యాణి దంపతులు, తల్లి జయప్రద గురువారం ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామికి రూ.1లక్ష విరాళం అందించారు. విరాళం ఇచ్చిన దాతల పేరు మీద ప్రతి రోజు నిత్యాన్నదాన ప్రసాద కార్యక్రమాలు నిర్వహించి 14 సంవత్సరాల పాటు అన్నదానంలో వారి పేరును నిర్వహిస్తామని ఈ సందర్భంగా శివనాగస్వామి తెలిపారు. అన్నదానానికి రూ.1లక్ష విరాళం ఇచ్చిన జలగం చంద్రశేఖర్ కుటుంబానికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా శివనాగస్వామి కోరి ప్రార్థించారు. అలాగే ఆలయంలోని ఉత్తరద్వార నిర్మాణానికి ఒక అజ్ఞాన భక్తుడి కుటుంబం రూ.1లక్ష విరాళం అందజేసినట్లు ఈ సందర్భంగా శివనాగస్వామి ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తెలిపారు.

## అల్లీపురంలో కాంగ్రెస్ ఖాళీ

**-కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు**
**-పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : ఖమ్మం నగరం 15వ డివిజన్ కాంగ్రెస్ ఖాళీ అయ్యింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీరెడ్డి నాగచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. డివిజన్ నుండి నాయకులు రాపూరి రాజేష్‌తో పాటు సామినేని నాగేశ్వరరావు, పత్తిపాటి అప్పారావు గుండె ఆదినారాయణ, ఉపేందర్‌రావు, గుండె నాగరాజు, గుండె రాజు, గుండె మహేష్, సంపంగి వీరబాబు, గురుముచ్చు వెంకన్న, బుర్ర తిరమల్, నల్లగట్ల శ్రీను, మేకపోతుల వెంకటేష్, తోటమళ్ళ సామేలు, తోటమాలి వెంకన్న, రత్నం, గుండె తెలపయ్య, సంపంగి అంజి, బొడ్డు కోటేశ్వరరావు, నల్లగట్ల పుల్లయ్య గుండె ధర్మయ్య, ఆమదాల వెంకటరత్నం, రావూరి సైదులు, రావూరి సతీష్, రావూరి నాగయ్య, రావూరి వెంకటేశ్వర్లు, డీలర్ అబ్బూరి, సామినేని లింగయ్య, రావూరి శిరీష, అబ్బురు ప్రభాత, అబ్బూరి మంగారావు, ముఖపాటి రామకృష్ణ, జానయ్య, ఎర్రుల దినేష్, మొకపోతుల మున్న, మగపోతుల నాగరాజు తదితరులు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేస్తున్న అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే ఆకాంక్షతో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నామని వారు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి ప్రధాత పువ్వాడ అజయ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వలరాజు, యువజన నాయకులు, గాదె అనిల్‌కుమార్, సామినేని ఉదయ్, డివిజన్ అధ్యక్షుడు యార్రం శెట్టి రవి, మొద్రమేకల కోటయ్య, తదితరులు ఉన్నారు.

# నవంబర్ 1న తెలంగాణా ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం



కార్పొరేషన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త

తెలంగాణా ఉద్యమకారుల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆత్మీయ సమావేశం నవంబర్1న ఖమ్మం లోని ఒయాసిస్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్లు సంఘం జిల్లా నాయకులు గురువారం ఇక్కడ సంఘం కార్యాలయంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం, బిసి ఎస్‌సి ఎస్టీ మైనార్టిటీ, ప్రజాసంఘాల జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు, డాక్టర్ గోపగాని శంకర్‌రావు, అర్వపల్లి విద్యాసాగర్, గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే అన్నారు. కానీ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. అంతే కాకుండా ఉద్యమంలో అనేక కష్టాలు ఎదుర్కొన్న వారికి ఈ ప్రభుత్వం గుర్తించ లేదన్నారు. కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో తెలంగాణాకారులకు 250 గజాల స్థలం ఇస్తానని ప్రకటించిందన్నారు. తాము మొదటి నుంచి కూడా తెలంగాణఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అలాగే ఇతరరాష్ట్రాల్లో ఇస్తున్నట్లుగా ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లో ఇతర వర్గాలు రిజర్వ్ చేస్తున్నట్లుగా ఉద్యమకారులకు ఇవ్వాలని ,తెలంగాణా ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తాము అనేక సార్లు విన్నవించినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ ప్రభుత్వ నియంతృత్వ పోకడలు, అవినీతి మితిమీరిం దని, నిరుద్యోగం పెరిగిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ఉద్యమకారుల పట్ల సానుకూల వైఖ రితో ఉన్న దృష్ట్యా నవంబర్ 30న జరిగే ఎన్ని కల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే అంశంపై ఉద్యమ కారులంతా ఒక నిర్ణయం తీసుకోవడం కోసం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. బుధవారం ఒయాసిస్‌లో ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి కాంగ్రెస్ నాయకులు సిఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్క, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారుల అధిక సంఖ్యలో హాజరుకావాల్సిందిగా వారు కోరారు. ఈ కరపత్రం ఆవిష్కరణలో సంఘం నాయకులు దాసరి శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, చావా వెంకటేశ్వర్లు, చల్లగుండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి దళిత బంధు పథకం

**- 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ**

**- కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో అభివృద్ధి శూన్యం**

**- మరొకసారి ఆశీర్వదించండి -మరింత అభివృద్ధి చేస్తా**

**- ప్రజా ఆశీర్వాదయాత్రలో మంత్రి కొప్పుల ఈశ్వర్**




**గొల్లపల్లి,ప్రభాతవార్త:** దళితుల అభ్యున్నతికై దళితబంధు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టారని,ఈ పథకం ద్వారా 40 వేల మంది దళితులు లబ్ధిపొందారని రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపూర్,అగ్గిమల్ల,గుంజపడుగు గ్రామాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా వాడవాడలు తిరుగుతూ,ప్రజల సమస్యలు తెలుసుకుంటూ,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా భారీ ఎత్తున మహిళలు మంగళహారతులు,బతుకమ్మ కోలాటాలతో,ఆట పాటలతో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు స్వాగతం పలికారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ అడ్డగోలు హామీలను నమ్మి మోసపోవద్దని,గతంలో కాంగ్రెస్ పాలనలో నీళ్ల కోసం,కరెంటు కోసం ప్రజలు ఎంత ఇబ్బందులు పడ్డారో,రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం నిజం కాదా అని ప్రజలకు వివరించారు.దళితవర్గాల అభ్యున్నతి కోసం దళితబంధు లాంటి పథకం అమలు చేసి అభివృద్ధి పరిచారన్నారు.40 వేల మంది దళితులు వారి జీవితాల్లో వెలుగులు నింపుకున్నారని చెప్పారు.రకరకాల వ్యాపారాలు ప్రారంభించి పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు.రాబోయే తొమ్మిదేళ్లలో రాష్ట్రంలోని దళితులందరికీ ప్రయోజనం చేకూరుతుందన్నారు.దళితబంధు ప్రతి ఒక్కరికీ అందుతుందని,ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దని అన్నారు.ఇళ్లులేనివారి కోసం గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కట్టిస్తున్నామని చెప్పుకొచ్చారు.రైతులకు 24 గంటల కరెంటు,నీళ్లు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు.పెన్షన్లు,రోడ్డు వేశామని కాంగ్రెస్ నేతలు కేవలం పదవుల కోసం పాకులాడుతున్నారు.తప్పా ప్రజాసంక్షేమాన్ని కాదన్నారు.50 ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్మరని,వాస్తవాలు చెప్తే వారి మాటలు మాత్రమే ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లోనూ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు. మండల జెడ్పిటిసి గొస్కుల జలేందర్, ఎంపిపి నక్క శంకర్,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్లు డా.రాజ సుమన్‌రావు, వెంకట మాధవరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శిలు మారంపెల్లి బాబు,చౌటుపల్లి తిరుపతి,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు,మండల బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్,యూత్ కన్వీనర్ రామ్‌చందర్‌రెడ్డి, మాజీ ఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో ఎన్నికల విధులను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం పని తీరును పరిశీలించి, పలు సూచనలు చేసిన కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధనలను రూపొందించిందని, వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడం మన కర్తవ్యమని అన్నారు. సమీకృత ఫిర్యాదు కేంద్రానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని నోడల్ అధికారిగా నియమించినట్లు, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజిల్ యాప్, జాతీయ గ్రీవెన్స్ సెల్, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ నుంచి వచ్చే ఫిర్యాదులను పశు సంవర్ధక శాఖ అధికారి ద్వారా వెంటనే క్షేత్ర స్థాయిలో ఉన్న బృందాలకు తెలియజేసి, వాటి పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత ఫిర్యాదు కేంద్రంలో ప్రతి నియోజక వర్గం వారీగా పని చేసే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వే లెన్స్ బృందా, వీడియో సర్వే లెన్స్ బృందాల వివరాలను నోటీసు బోర్డు ద్వారా తెలియజేయాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతీ బృందం మూడు షిఫ్ట్‌లలో 24గంటల పాటు పని చేస్తుందని, దానికి అనుగుణంగా సిబ్బంది నియామకం, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.

# నేరాలు-దారుణాలు

## గోపాలపురంలో మద్యం బాటిళ్ళు సాధీనం

కామేపల్లి,అక్టోబర్ 26, ప్రభాతవార్త :

కామేపల్లి మంచాయతీ పరిధిలోని గోపాలపురం తండాలో హాట్కర్ చంద్రకళ బెల్ట్ షాప్ లో 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఆమెపై ఎస్సైపి ప్రమీణ్ కుమార్ సారథ్యంలో కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ జడల రవి గురువారం తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉండటం నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తూ మద్యం బాటిల్ల విక్రయానికి పాల్పడుతుండటంతో బాటిల్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు స్వాధీనం చేస్తున్న మద్యం బాటిల్ల విలువ రూ. 2500 అని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



సత్తుపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి తిరిగి ఇంటికి వెళుతున్న మహిళను వెనుక నుండి వచ్చిన లారీ ఢీకున్న సంఘటన సత్తుపల్లి బస్టాండ్ సమీపంలో ఫారెస్ట్ చెక్‌పోస్టు వద్ద గురువారం చోటు చేసుకుంది. పోలీస్‌ల కథనం ప్రకారం.. మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన తడికమళ్ళ సంధ్యారాణి (26) అనారోగ్యం రీత్యా సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి ద్విచక్ర వాహనంపై వచ్చి వైద్యం చేయించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా ఫారెస్ట్ చెక్‌పోస్ట్ సమీపంలోకి రాగానే ఖమ్మం నుండి అశ్వారావుపేట వైపు వెళుతున్న డబ్ల్యూబి 17 4067 నెంబరుగల లారీ వెనుక నుంచి ఢీకొనడంతో సంధ్యారాణికి తీవ్రగాయాలు కాగా, సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా డాక్టర్లు అప్పటికే సంధ్యారాణి మృతిచెందినట్లు ప్రకటించారు. మృతురాలికి భర్త, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. ఢీకొట్టిన లారీ డ్రైవర్ పారిపోతుండంతో స్థానికులు వెంటపడటంతో లారీను వదిలి పరారయ్యాడు. పోలీస్‌లు లారీను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయితీ ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ

తల్లాడ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



గ్రామపంచాయితీకి చెందిన ట్రాక్టర్ రోడ్డు ప్రక్కన చెట్లను శుభ్రం చేస్తుండగా సత్తుపల్లి వైపు నుండి ఖమ్మం వైపు వస్తున్న లారీ వేగంగా వచ్చి ఢీకొనడంతో ట్రాక్టర్ ట్రక్కు బోల్తా పడింది. ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ తృటిన తప్పించుకున్నారు. ట్రాక్టర్ నుజ్జునుజ్జయింది.

## దేవాలయంలో చోరీ

తల్లాడ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో కొలువై ఉన్న స్వయం భూ శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటాచలపతి దేవాలయంలోకి బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి, హుండీ తాళాలు పగలగొట్టి, నగదు చోరీ చేశారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం ఆలయంలోకి వచ్చిన పూజారి వరప్రసాదాచార్యలకు హుండీ లాకులు తొలగించి ఉండటంతో దొంగతనం జరిగిందని గ్రహించి వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇచ్చినట్లు వారు తెలిపారు.




# రైతుబంధు నిలిపివేయమనడం కాంగ్రెస్ ద్వంద వైఖరికి నిదర్శనం

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోయం రాజారావు**

*చర్ల, ప్రభాతవార్త :*



రైతులకు ఎంతో లబ్ధిచేకూర్చే రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరికి నిదర్శనం అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల ముఖ్య నాయకులు సమావేశం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రైతుబంధు దళిత బంధును నిలిపి వేయాలని ఈసీకి ఫిర్యాదు చేయడాన్ని వ్యతిరేఖిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఎన్నికల ఇంచార్జి తాతా మధు ఆదేశాల మేరకు అత్యవసర సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేఖ రాయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రేపు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు రెడ్డి, అధికార ప్రతినిధి ఇర్సవడ్ల రాము, సర్పంచ్ కాపుల కృష్ణర్జున రావు, బిసిసెల్ అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, రైతు బంధు సమితి క్లస్టర్ ఇంచార్జి తోటపల్లి మాధవరావు, ఎస్సీసెల్ అధ్యక్షులు తోటమల్ల వరప్రసాద్, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, మాజీ ఎంపీటీసీ ఆలం ఈశ్వర్, తోటమల్ల రవి, బోళ్ళ వినోద్, తడికల బుల్లెబ్బాయి, గోరింట్ల వెంకటేశ్వరావు, కుప్పా నిరంజన్, అంబోజి సతీష్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ పంజా రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల రక్తదాన శిబిరానికి విశేష స్పందన

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఎంతోమంది పోలీసుల ప్రాణత్యాగాలకు గుర్తుగా 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించడానికి కారణమని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని గురువారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ముఖ్యఅతిథిగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. భద్రాచలంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. భద్రాచలంలో విధులు నిర్వర్తించే పోలీసే అధికారులు, సిబ్బందితో కలిసి స్వయంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ రక్తదానం చేసి సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌ల నుండి పోలీస్ సిబ్బంది, ప్రజలు, ముఖ్యంగా భద్రాచలం పట్టణ ప్రజలు, యువకులు తదితరులు ఆలా 50మందికి పైగా పాల్గొని రక్త శిబిరాన్ని విజయవంతం చేశారు. అదేవిదంగా ఏరియా ఆసుపత్రిలో గల రక్తనిధి కేంద్రాన్ని ఆయన పరిశీలించి ఎన్ని విధాలుగా రక్తాన్ని శుద్ది చేస్తారు, రక్తదానం వలన కలిగే ఉపయోగాలు మరియు తదితర అంశాలను ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచల ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ..ఈ రక్తదాన శిబిరం వల్ల భద్రాచలం నియోజవర్గంతో ఉన్న తలసేమియా వ్యాధిగ్రస్తులతో పాటు మరికొంత మంది రోగులకు రక్తం అవసరం ఉంటుంది. కాబట్టి ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన సమయంలో ప్రజలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, అలా చేయడం అందరికీ శుభ పరిణామం అని తెలిపారు. సంస్థల ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చేపల వేట హక్కులపై గోదావరిలో "గలాట"

**-దుమ్ముగూడెం గోదావరి ఆనకట్ట వద్ద ప్రగళ్ళపల్లి - కొమ్మరిగూడెం గ్రామాల చేపల వేటగాళ్ల మధ్య ఘర్షణ**

**-గోదావరి నదిలో కర్రలతో కొట్టుకున్న ఇరుగ్రామాల వేటగాళ్ళు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



గోదావరి నదిలో చేపలు వేటాడే హక్కు మాదంటే మాది అంటూ గోదావరి ఎడమ వైపు ఉన్న ప్రగళ్ళపల్లి వాసులు కుడివైపు ఉన్న కుమ్మరిగూడెం వాసులు గోదావరి నదిలో గలాట చేశారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దుమ్ముగూడెం గోదావరి నదిపై ఆనాడు బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆనకట్ట వద్ద ఎన్నో సంవత్సరాలుగా ప్రగళ్ళపల్లి (సున్నంబట్టి) గ్రామానికి కొందరు చేపల వేట చేస్తూ జీవిస్తున్నారు. గత కొన్ని రోజులుగా గోదావరి ఆనకట్టకు కుడివైపు ఉన్న కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆనకట్టపై చేపల వేటాడే హక్కు మాదంటూ ప్రగళ్ళపల్లి వాసులపై కర్రలతో దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గోదావరి వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత బ్రిటిష్ వారు నిర్మించిన ఆనకట్టపై వలలు వేస్తూ చేపలను పడుతుంటారు. ఇట్టి క్రమంలో గత కొన్ని రోజుల క్రితం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆనకట్ట వద్ద ఉన్న తూములపై ఇసుక బస్తాలను వేసి ఇసుక బస్తాల మధ్యలో నీటి ప్రవాహంలో వల వేసి చేపలను పడుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల రెండు రోజుల క్రితం గోదావరిలో నీటిమట్టం పెరిగి వారు వేసిన ఇసుక బస్తాలు గోదావరి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఇసుక బస్తాలను ప్రగళ్ళపల్లి వాసులు తొలగించారంటూ కుమ్మరిగూడెం వాసులు ఆరోపణలు చేశారు. బుధవారం సుమారు 20 మంది కుమ్మరిగూడెం వాసులు కర్రలు పట్టుకుని ప్రగళ్ళపల్లి వాసులపై గోదావరి నదిలో దాడికి దిగారు. ఈ క్రమంలో ఇరు వర్గాలు నదిలో తోసుకుంటూ ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో కొంతమంది ప్రగళ్ళపల్లి వాసులకు గాయాలయ్యాయి. జరిగిన సంఘటనపై ప్రగళ్ళపల్లి వాసులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కుమ్మరిగూడెం వాసులు అశ్వాపురం మండలంలో ఫిర్యాదు చేశారు.

**-ఎన్నో ఏండ్లుగా మేమే చేపలు వేటాడుతున్నాం**

గత కొన్ని సంవత్సరాలుగా గోదావరి ఆనకట్ట వద్ద వలలు వేస్తూ చేపల వేట చేస్తూ జీవిస్తున్నామని అటువంటి సమయంలో ఈ సంవత్సరం కుమ్మరిగూడెం వాసులు మాకే చేపలు వేటాడే హక్కు ఉందంటూ మాపై దౌర్జన్యం చేయడం అన్యాయమని ప్రగళ్ళపల్లి వాసులు ఆరోపిస్తున్నారు. అకస్మాత్తుగా కర్రలతో దాడులు చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని ప్రగళ్ళపల్లి వాసులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తుకు కసరత్తులు

**-చెక్‌పోస్టులను బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం**

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్కారీ డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రెడ్డి**

*సారపాక, ప్రభాతవార్త :*



రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కొత్తగూడెం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ బోర్డర్ కో-ఆర్డినేషన్ మీటింగ్ సారపాక ఐటీసీ పేపర్ బోర్డ్ ప్రాంగణంలోని మయూరి సమావేశ మందిరంలో జరగింది. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్కారీ డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ..పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఎక్సైజ్ అధికారుల సహకారంతో తెలంగాణలోకి మద్యం, నాటు సారాయి, గంజాయి, లాంటి మత్తు పదార్థాలు దిగుమతి కాకుండా చర్యలు తీసుకోవాడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు అదేవిదంగా తాత్కాలిక బోర్డర్ చెక్‌పోస్టల ఏర్పాటు మరియు ఇప్పటికే ఉన్న చెక్‌పోస్టులను బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రాల అధికారులతో కలిసి సరిహద్దు ప్రాంతాలలో ఉమ్మడి దాడులు నిర్వహించి ఎక్సైజ్ నేరాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గణేష్, కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిడెంట్ కరం చంద్, భద్రాచలం ఎస్‌హెచ్‌ఓ రహిమున్నిసా బేగం, పాల్వంచ ఎస్‌హెచ్‌ఓ గురునాథ్ రాథోడ్, కుంట ఎస్‌హెచ్‌ఓ సమర్థ, కొత్తగూడెం, డిటిఎఫ్ సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ గౌతమ్, చెక్‌పోస్ట్ ఎస్ఐ రతన్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మావోయిస్టులు అమర్చిన మందుపాతరకు ఆవు బలి

**-మావోయిస్టుల వికృత చర్యల వలన ప్రాణభయంతో బ్రతుకుతున్న ఆదివాసీలు**

**-ఏఎస్పీ పారితోష్ పంకజ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని రాంపూరం పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రెషర్ మైన్ పేలటం వలన బుధవారం ఒక ఆవు చనిపోయిందని భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ వారు అడువులలో ప్రెషర్‌మైన్‌లను అమర్చడం వలన పాడి పశువులకు జీవనధారంగా బతుకుతున్న ఒక గిరిజన రైతు యొక్క ఆవు చనిపోవడం జరిగిందని, తన ఆవు చనిపోవడం వలన సుమారు రూ.1లక్ష నష్టాన్ని కలిగించడమే కాకుడా తన జీవనాధారాన్ని కూడా దూరం చేశారని మండిపడ్డారు. అంతేకాక నిత్యం ప్రెషర్ మైన్‌లను అమర్చుతూ అడవులలో పశువులను, మేకలను మేపుకునే ఆదివాసీ ప్రజల ప్రాణాలతో, వారి పశువుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఆదివాసీ ప్రజలకు అండగా ఉంటామని మాయమాటలు చెబుతూ నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు వారి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, వారి మీటింగ్‌లకు హాజరు కాకపోతే చంపుతామని బెదరిస్తూ అడవినే నమ్ముకుని బ్రతికే ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకుల వికృత చేష్టల వలన ఇప్పటికే చాలా మంది అమాయక ఆదివాసీ గిరిజనులు, వారి పశువులు గాయపడడం, లేదా మరణించడం జరిగిందని అన్నారు. ఆదివాసీ ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు ఆదివాసీల సంక్షేమాన్ని విస్మరించి ఆదివాసీలను అడవుల్లో తిరగకుండా ఆంక్షలు విధిస్తున్నారని అన్నారు. అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకుల అనాలోచిత చర్యలను ఆదివాసీ గ్రామాల ప్రజలు గ్రహించి వారిని గ్రామాలకు రాకుండా బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ గెలుపు అస్త్రాలు

## -మధిరలో అన్నీతానై కాంగ్రెస్ ప్రచారంలో 'నందిని'-అన్నివేళల్లో అండగా ఉంటామంటున్న 'సూర్య'



మధిర,అక్టోబం26ప్రభాతవార్త

రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజల ముందుకు వచ్చిందని, ఇవే పార్టీ గెలుపుకు అస్త్రాలుగా మారనున్నాయని మధిర సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సతీమణి మల్లునందిని అన్నారు. గురువారం మధిరలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఉన్న భట్టివిక్రమార్క తరుపున ఎప్పటిలాగే అన్నీతానై తనతో పాటు తనయుడు సూర్యవిక్రమాదిత్యతో కలిసి ప్రచారాన్ని ముమ్మరం చేసారు. మధిర పట్టణంలోని లడక్‌బజార్,ప్రధానవీధితో పాటు పలు వార్డుల్లో నందినీవిక్రమార్క, ఎంప్లాయీస్ కాలనీ,హనుమాన్‌కాలనీ ప్రాంతాలలో సూర్యవిక్రమాదిత్య ప్రచారం చేసారు. ప్రముఖులను, విద్యావేత్తలను, రాజకీయ నాయకులను కలిసి ఆరు గ్యారెంటీలతో కూడిన పత్రాలను పంపిణీ చేసి కాంగ్రెస్‌పార్టీకి మద్దతుగా భట్టివిక్రమార్క అండగా నిలిచి ఓటువేయాలని కోరారు. మధిర ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో రాష్ట్ర ఏర్పాటు చేసిన పార్టీ ఎమ్మెల్యేగా సిఎల్‌పి నాయకునిగా ప్రజాసమస్యలు సంక్షేమ అభివృద్ధిపథకాలపై రాజీలేని విధంగా ప్రభుత్వాన్ని శాసనసభలో నిలదీసి పేద,బడుగు బలహీన వర్గాల పక్షాన భట్టివిక్రమార్క నిలిచారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయకపోగా, ప్రజలను మభ్యపెడుతూ మరోసారి అధికారంలోకి రావాలన్న ఆలోచన చేస్తున్నదని దీనిని ప్రజలు గుర్తించాలన్నారు. దేశానికి రాష్ట్రానికి దిశానిర్ధేశనం చేసిన కాంగ్రెస్‌పార్టీ ఇందిరమ్మరాజ్యాన్ని తీసుకువచ్చేం దుకు ప్రజల ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రప్రజలకు కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు భరోసానిచ్చేవిగా ఉన్నాయన్నారు. భట్టివిక్రమార్క గెలుపుతో మధిర ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఇచ్చిన హామీలు, మ్యానిఫెస్టోపై ప్రజల్లో నమ్మకం లేదన్నారు. ప్రజల్లో కాంగ్రెస్‌పార్టీపై నమ్మకం మెండుగా ఉన్నదని, వారి నుండి వస్తున్న స్పందన బిఆర్ఎస్‌పార్టీ పై ఉన్న అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయన్నారు. పార్టీశ్రేణులు కార్యకర్తలు పార్టీ గ్యారెంటీలను ఇంటింటికి చేర్చి విస్తృతంగా ప్రచారాన్ని చేయాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళకాలంలో అమలుచేయని సంక్షేమపథకాలు, హామీలు,వాటివలన ప్రజలకు, నిరుద్యోగులు, యువతకు జరిగిన నష్టాన్ని వివరించాలని కోరారు. కార్యక్రమాలలో నాయకులు వేమిరెడ్డిశ్రీనివాసరెడ్డి, మొండితోక సుధాకర్,సూరంశెట్టికిశోర్,బాజీ,షన్ను,పారుపల్లి విజయ్ణ్న, తూమాటినవీన్ పాల్గొన్నారు.




# భద్రత చెక్కులు అందజేత

కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త :



కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలోని కేశవపట్నం పోలీసు స్టేషన్‌లో పనిచేస్తూ గుండెపోటుతో మృతిచెందిన హెడ్‌కానిస్టేబుల్ కే.పరంధాములు కుటుంబసభ్యులకు, గురువారం జిల్లా కేంద్రంలోని కమీషనరేట్‌లో పోలీసు కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ కే.పరంధాములు ఈ ఏడాది జూన్ 27న గుండెపోటుతో మృతిచెందినట్లు కమీషనర్ తెలిపారు. ప్రభుత్వం భద్రత పథకం కింద మంజూరు చేసిన రూ.8లక్షల, కార్పస్ ఫండ్ రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని చెక్ ద్వారా భార్య శ్యామల, ఇద్దరు పిల్లలకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ముని రామయ్య, సీనియర్ అసిస్టెంట్ నల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, సెక్షన్ క్లర్క్ రహెన సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డగా ఆశీర్వదించండి అభివృద్ధిచేస్తా

## -మధిరలో పట్టణంలో గ్రామాల్లో

## లింగాల విస్తృత ప్రచారం



మధిర,అక్టోబర్26ప్రభాతవార్త

తనను మీబిడ్డగా అశీర్వదించి ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని ఈప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ ప్రజలను కోరారు. గురువారం మధిరలోని పలువురు ప్రముఖులను వారి ఇండ్లకువెళ్ళి కలిసిన ఆయనకు వారి నుండి ఆత్మీయస్వాగతం లభించింది.

రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ గెలుపు లక్ష్యంగా మధిర నియోజకవర్గంలో నాయకులు ప్రచారాన్ని విస్తృతం చేసారు. మధిర మండలంలోని పలు గ్రామాలలో పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తలు, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, వార్డులవారీగా పార్టీ నాయకులతో ఆయన సమావేశాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత మధిర రూపురేఖలను మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. జిల్లా పరిషత్‌ఛైర్మన్‌గా మధిర నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమపథకాలను అందించడంతో పాటు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేసానని, తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే మీసేవకునిగా అప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో పదేళ్ళకాలంలో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచిందన్నారు. మధిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులతో పాటు సంక్షేమపథకాల వర్తింపులో జిల్లాలో అగ్రబాగాన నిలిచిందన్నారు. మధిరలో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని కోరారు. ఆయన వెంట పార్టీ మండల,పట్టణ బాద్యులు పలువురు కౌన్సిలర్‌లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మక్కాన్‌సింగ్‌కు మద్దతు ప్రకటించిన జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు ఒక్కతాటిపైకి వస్తున్నారు. ఇంత వరకు తాను కూడా రామగుండం కాంగ్రెస్ పారీ టికెట్ ఆశించిన ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బి.జనక్ ప్రసాద్ కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇప్పటి వరకు ఐఎన్‌టియుసి కోటాలో కాంగ్రెస్ పార్టీ తనకే టికెట్ ఇస్తుందని, టికెట్ ఆశించిన ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు బి.జనక్ ప్రసాద్ రామగుండం నియోజక వర్గం నుంచి మొదటి జాబితాలో రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు ప్రకటించిన తరువాత కొద్ది వ్యవధిలోనే స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్ధతు ప్రకటించడం ఇక్కడి కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టియుసి నాయకులలో ఒక ఐక్యత ఏర్పడింది. గురువారం నాడు మక్కాన్‌సింగ్, జనక్ ప్రసాద్ క్యాంప్ కార్యాలయంకు వెళ్లడంతో ఆయన మక్కాన్‌సింగ్‌ను సాదారంగా ఆహ్వానించారు. దీంతో ఇక్కడి కార్మిక సంఘాల నాయకులు కూడా హర్షం ప్రకటించారు. ఐఎన్‌టియుసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్ధతుగా రేపటి నుంచి జరిగే ఎన్నికల ప్రచారంలో కీలకమైన మార్పులు ఉండే అవకాశాలు ఉంటాయని పలువురు భావిస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ రెడ్డి, సిద్ధంశెట్టి రాజమౌళి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, వంగ లక్ష్మిపతి గౌడ్, జెట్టి శంకర్ రావు, వడ్డెపల్లి దాస్, రంశెట్టి నరేందర్, సదానందం, వికాస్ కుమార్ యాదవ్, దేవులపల్లి రాజేందర్, కలవేన శ్యాం, ఎట్టం కృష్ణ, అక్బర్ అలీ, పోచయ్య, కొత్త సత్యనారాయణ రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, దేవీ భూమయ్య, పేరం శ్రీనివాస్, శ్రీనివాస్, నాగరాజు, కుమారస్వామి, అల్లావుద్దీన్ తదితరులున్నారు.

# ఎస్‌సీసీ ఇంటర్ గ్రూప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** ఈ నెల 27వ తేదీ నుండి నవంబర్ 5వ తేదీ వరకు జరిగే ఎన్‌సీసీ ఇంటర్ గ్రూప్ పోటీలలో 9వ తరగతి విద్యార్థిని జోగుల శ్రీహిత ప్రాతినిధ్యం వహిస్తుందని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. హైద్రాబాద్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎన్‌సీసీ డైరెక్టరేట్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ గ్రూప్ పోటీలలో (ఐజీసీ - ఆర్‌డీసీ) సాంస్కృతిక, కవాతు, ఫ్లాగే రియా, ప్రధానమంత్రి ర్యాలీ వంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల అదిలాబాద్, గజ్వేల్‌లో నిర్వహించిన ఇంటర్ బెటాలియన్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ఇంటర్ గ్రూప్ పోటలకు ఎంపికైనదని 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ డానియల్ లాట్జిమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్ గ్రూప్ పోటీలలో పాల్గొనబోతున్న జోగుల శ్రీహితను పారమిత విద్యాసంస్థల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా పాఠశాల డైరెక్టర్‌లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, వినోద్‌రావు, హనుమంతరావు,



ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ఎస్‌వోడీ తిరుపతిరావు, ఎన్‌సీసీ అధికారి రాంసాయి, ఎక్స్ సర్వీస్‌మెన్ రమేష్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# రాయపట్నం చెక్‌పోస్టును సందర్శించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

ధర్మపురి,ప్రభాతవార్త :

ఎన్నికల్లో భాగంగా స్థానిక పోలీసులు రాయపట్నం చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ గురువారం చెక్‌పోస్టును సందర్శించారు.వాహనాల్లో అక్రమంగా డబ్బు రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని,విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానిక పోలీసులు ఆదేశించారు. అనంతరం ధర్మపురి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి కేసుల వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట స్థానిక సిఐ రమణ మూర్తి,ఎస్సైలు ఉన్నారు.

# కొప్పుల ఈశ్వర్ సమక్షంలో చేరిక

**ఎండపల్లి,ప్రభాతవార్త :** ఎండపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తపేట గ్రామానికి చెందిన 110 మంది మహిళలు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.కెసిఆర్ పథకాలు,మంత్రి కొప్పుల ఈశ్వర్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై మండల మహిళా ఆర్గనైజర్స్ బూరగడ్డ మౌనిక ,జాడి దుష్యంతారాణి,జాడీ రాదా ఆధ్వర్యంలో పార్టీ చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలోసింహాచలం జగన్, జలేంధర్‌రెడ్డి, మామిడిపల్లి రామయ్య,జీరెడ్డి మహేంధర్‌రెడ్డి, రాజేష్,కొడి గంగయ్య, ఎండి రియాజ్,కంది విష్ణు పాల్గొన్నారు.

# పదవుల కోసం కాదు ఈప్రాంతం అభివృద్ది ముఖ్యం

## మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారయణ కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసి,సర్పంచులు

వెంకటాపురం(నూగూరు),అక్టోబర్27,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత మొదటి సారి మండల పర్యటనకి వచ్చిన బాలసాని లక్ష్మీనారయణనికి ఘనస్వాగతం లబించింది. అయన వెంట నడవాలి అనుకునే కార్యకర్తలతో అయన సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమంలో అయన వెంట కాంగ్రెస్‌లో భారీ చెరికలు జరిగాయి మండల వ్యాప్తంగా ఉన్న అయన అభిమానులతో పాటు,మరికాల, నూగూరు ,బెస్తాగూడెం,బీసిమర్రిగూడెం,రాచపల్లి,మొర్రావాణిగూడెం,బర్లగూడెం ఎంపిటీసి,జెడ్పీడీసి పాయం రమణ అయన పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి అహ్వానించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ పదవుల కోసం పార్టీ మారలేదని భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీ మారాల్సి వచ్చింది అని ఇక్కడ రాజకీయంగా మా కుటుంబం ఎటువంటి పదవులు అనుభవించలేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు రాజకీయంగా ఏస్దాయిలో ఉన్నా నిరంతరం ఈప్రాంతం అభివృద్ధికోసమే తాపాత్రాయపడ్డాను అని ఇక్కడ అభివృద్ధి చేయాలని కాంక్ష తప్పా వేరే లేదన్నారు ఇక్కడ తాను తెచ్చిన నిధులతో అభివృద్ధి జరిగింది కాని ఇంకా ఏనాయకుడు ఇటువైపు చూసిన మంత్రిగాని,నాయకుడుగాని లేరన్నారు.తాను ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడు తన నిధులతోపాటు,తాను ఈప్రాతం గురించి వెళ్ళి మంజూరు చేపించిన నిధులు తప్పా ఈనియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే కాంక్ష బిఆర్ఎస్‌కి గాని,కేసిఆర్‌కిగాని లేదన్నారు తాను సూదీర్గరాజకీయ అనుభవంలో ఎప్పుడు స్వార్దప్రయోజనాలకోసం పనిచేయలేదు అనేది తన వెంట నడిచిన ప్రతిఒక్కరి తెలుసన్నారు ఇప్పుడు కూడా కాంగ్రెస్లఓకి తాను మారిన ఎవరిని పార్టీమారమని గాని ఒత్తిడి తీసుకువచ్చిన సందర్భం కూడా లేదని నన్ను నమ్మి వచ్చినవారికి అండగా ఉంటానన్నారు ఈరోజు తనకోసం ఇంతమంది కాంగ్రెస్‌పార్టీలోకి రావడం అనందాన్ని ఇచ్చింది భవిష్యత్‌లో కూడా వారికి ఎటువంటి లోటు రాకుండా చూసుకుంటా అని అన్నారు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి అందరం కలికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి తోడ్పతాం అన్నారు అనంతరం జెడ్పిటీసి పాయం రమణ మాట్లాడుతూ రాజకీయల్లోకి రావడానికి బాలసానే ముఖ్య కారణం అని వారు ఎటువంటి నిర్ణయం తీసు కున్నా అయన వెంట నడవడానికి సిద్దంగా ఉండి ఈరోజు కాంగ్రెస్‌లో చేరడం జరిగింది అని భవిష్యత్‌లో కూడా అయన అదేశాల మేరాకు ఈప్రాతంలో పనిచేస్తా అని నాతోపాటు కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్‌లు కూడా అదేవిధంగా పనిచేస్తారు అని అందరం కలికట్టుగా పనిచేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయానికి కృషిచేస్తాం అని తెలిపారు ఈకార్యక్రమంలో మండల అద్యక్షుడు సయ్యద్ హుస్సేన్,సోసైటీ అద్యక్షుడు చిడెం మొహన్‌రావు,మన్యం సునీల్, సర్పంచ్‌లు సత్యవతి,ఇండ్ల లలిత,సమ్మయ్య, లాలిబాబు, సమ్మయ్య,బాలసాని వేణు, మధు,గాందెర్ల నాగేశ్వరావు,మంచర్ల బిక్షపతి,తోటక్షను,చిడెం నాగేశ్వరావు తదితరులు పాల్గోన్నారు.



# అన్ని వర్గాల అభివృద్ధి ఒక్క బిఆర్ఎస్ పార్టితోనే సాధ్యం

గార్ల, అక్టోబర్26 ప్రభాతవార్త:

వెనుకబడిన గ్రామాలతో పాటు అన్నిగ్రామాలు, అన్నివర్గాల అభివృద్ధి సాధించాలంటే ఒక్క బిఆర్ఎస్ పార్టితోనే సాధ్యమని, మరింత అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించాలని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ అన్నారు. రానున్న అసెంబ్లి ఎన్నికలలో భాగంగా గురువారం మండల పరిధిలో బాలాజీతండా, శేరిపురం, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, చిన్న బంజ రాతండా పంచాయితీలలో ఇంటింటి ప్రచారంలో ఆమే పాల్గోన్నారు. ఈసందర్బంగా ఇంటింటి ప్రచారంలో మహిళలు మంగళ మరతులు పట్టి స్వాగతం పలికి ఆశీర్వదించారు. గత65సంవత్సరాల కాలంలో ఇతర పార్టి హయాంలో ఏనాడు ఇలలనందు నియోజవర్గం అభివృద్ధిని పట్టించుకున్నా పాపానపోలేదన్నారు. నియోజకవర్గంపై ఎలాంటి అవగాహన లేకుండా అభివృద్ధి చేస్తామని ప్రజల్లోకి ఓట్లకోసం వస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని ,నియోజకవర్గంలో ప్రతిగడప గడపకు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని అభివృద్ధికి కృషిచేసి సగర్వంగా ప్రజల వద్దకు మరోసారి వస్తున్నాన్నారు. గెలిపించాకా కెసిఆర్ ప్రకటించిన ఎన్నికల మెనిఫెస్టో ప్రతిఒక్క పథకాన్ని ఖచ్చితంగా అమలు చేసి అభివృద్ధి చూపుతామని హామీ ఇచ్చారు. తొలుత శేరిపురం పంచాయితీలో రైతుపోలాల వద్ద రైతులకు రైతుబంధు రాకుండా కుట్రచేస్తున్న కాంగ్రేస్‌పార్టికి వ్యతిరేకంగా చేస్తున్న నిరసన ర్యాలీలో పాల్గొని సంఘుభావం తెలిపి రాష్ట్రంలో కెసిఆర్ రైతులకు అండగా ఉంటారని మహబూబాబాద్‌జిల్లా చైర్‌పర్సన్ ఆంగోత్ బిందుతో కలిసి ఆమే భరోసా ఇచ్చారు. మెనిపెస్టోలోని సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 3వేలు బృతి, రైతుబంధు 16వేలకు పెంచడం,



వికలాంగుల పెన్షన్ 6వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్టపరిమితి 15లక్షలకు, వంటగ్యాస్ 4వేలకే అందించబోతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, సర్పంచులు, ఎంపిటిసిలు, ధరావత్‌సక్రు, మండల నాయ కులు, హరినాయక్, శ్రీనాద్, తాళ్ళూరి శ్రీనివాస్, అభిమానులు, తదితరులున్నారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

## -ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్

నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

రాభోయే ఎన్నికలను శాంతియుతంగా జరపడం కోసం ఆయా పార్టీలతో పాటు గ్రామాల ప్రజలు సహకరించాలని వరంగల్ ఈస్ట్‌జోన్ డీపీసీ రవీందర్ అన్నారు. గురువారం పట్టణంలోని చెక్‌పోస్టుతో పాటు పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అనంతరం లక్నెపల్లి గ్రామంలో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా నిర్వహించే ఎన్నికలను సామరస్యంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఎలాంటి వ్యక్తిగత కక్ష్యలు రాజకీయ గొడవలకు దిగకుండా ప్రశాంతంగా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమల్, సిఐలు రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





**దుగ్గొండిలో....**

రాభోయే అసెంబ్లీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరగాలని ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. మండలం లోని తొగర్రాయి గ్రామంలో గురువారం ఎన్నికలపై పోలీసులు ప్రజలకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే అసెంబ్లీ ఎన్నికలకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలు సజావుగా కొనసాగాలన్నారు. . ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరు సహకరించాలన్నారు. ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర ^మంలో ఏసిపి తిరుమల్, సిఐ కిషన్, ఎస్ఐ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ గురువారం మండలంలోని మంగళవారిపేట గ్రామం వద్ద వాహనాల తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొన సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. 24 గంటల పాటు వాహనాలను పరిశీలించాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత చర్యలను చేపట్టాలన్నారు.

# ఆడపిల్ల పుడితే ఐదు వేలు ఇవ్వడం వాస్తవమే-శ్రీనివాస్

హన్మకొండ ప్రతినిధి,ప్రభాతవార్త



ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామానికి చెందిన గుర్రపు(గంప)శ్రీనివాస్ కంగన్ వాటర్లో జాబ్ చేస్తూ దామెర గ్రామానికి ఎదో మంచి చేద్దామన్న దృఢ సంకల్పంతోదసరాకు ముందు దామెర గ్రామంలో ఆడపిల్ల పుడితే బంగారు తల్లి పేరుతో ఐదు వేల రూపాయలను వారి పేరు మీద బ్యాంకులో జమ చేస్తామని శ్రీనివాస్ అన్నారు.దసరా రోజున ప్రామిస్ కూడా చేసినట్లు వారన్నారు.ఈ సందర్భంగా గుర్రపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజుల్లో మూడ ఆచారాలపై ప్రజలు నమ్మకం పెట్టుకునిప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో గ్రామాల్లో ఆడపిల్ల అని తెలుసుకుని బ్రున హత్యలు చేపిస్తూ మహా తప్పు చేస్తున్నారని అన్నారు.కానీ ఆడపిల్ల అంటే ఇంటికి బంగారు లక్ష్మిఅని ప్రజలు తెలుసుకోవాలన్న సంకల్పంతో ఈ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆడపిల్ల పుట్టిన వెంటనే తండ్రి తల్లి ఆధార్ నామిని పాప బర్త్ సర్టిఫికేట్ ఇస్తే సరిపోతుందని అన్నారు.

# సీనియర్ నాయకులుగా ఉంటూ చిల్లరగా దిగజారడం శోచనీయం

## - నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది

నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతూ సీనియర్ నాయకులుగా



ఉంటూ చిల్లరగా దిగజారడం శోచనీయమని నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞత లేని ఆలోచనలు ప్రతిపక్ష నాయకులవన్నారు. వారికి నీతి మాలిన పనులు తప్పా, మరొక ఆలోచనలు లేవన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిల్లీలో ఉన్న ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం దుర్మార్గమన్నారు. సీనియర్ నాయకులుగా ఉంటూ, ఇలా చిల్లరగా దిగజారడం అత్యంత శోచనీయమన్నారు. ఎప్పటి నుండో అమలవుతున్న పథకాలను ఆపాలని కోరడం ప్రజల సంతోషాలను ఓర్వలేని తనమన్నారు. దీనిని నిరసిస్తూ ప్రజల వారి వైఖరిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌పైకి వచ్చిందే. అవినీతి అక్రమాల పునాదుల మీదనే రూ. 66 లక్షలపై చిలుకు రైతులకు రైతుబంధు డబ్బులు పడాల్సిన సందర్భమన్నారు. గృహలక్ష్మి పథకం వారికి ఏ అకౌంట్లో డబ్బులు పడాల్సి ఉంది. కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు రవాల్సి ఉంది. పేదలు బాగుపడే పథకాలను వ్యతిరేకించడం మంచి పద్దతి కాదన్నారు. సాగునీటి విద్యుత్ సరఫరాను కూడా ఆపాలనుకునే ఆలోచనలో ఉన్నట్లు అనిపిస్తుందన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, నాగిశెట్టి పద్మప్రసాద్, నాయకులు మండల శ్రీనివాస్, కోమాండ్ల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలను పెంచాలి

నల్లబెల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి అవగాహన కల్పించడంతో పాటు ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య శాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టికతో పాటు వైద్యశాలలోని గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సీతాకాలం సమయంలో దగ్గు, ఆస్తమా జలుబు లాంటి వ్యాదులు వచ్చే ప్రమాదం ఉందని, వీటి పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండి చికిత్స నందించాలని ఆయన సూచించారు. విధుల పట్ల ఇర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. వీరి వెంట స్థానిక వైద్యాధికారి పి.బి.ఆచార్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో బిఎస్‌పి అభ్యర్థి యెర్రా కామేష్ ప్రచారం



**పాల్వంచ, అక్టోబర్ 26, ప్రభాత వార్త**

పాల్వంచ మున్సిపాలిటీ ఎన్నికలునిర్వహించి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ హామీ ఇచ్చారు. గురువారం మన కొత్తగూడెం మన కామేష్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మార్కెట్ ఏరియాలో షాపు షాపుకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొంతమంది స్వార్థరాజకీయ నాయకులు పట్టణానికి మున్సిపల్ ఎన్నికలు జరగకుండా కోర్టు కేసుల పేరుతో కాలయాజన చేస్తున్నారని అన్నారు. తనను గెలిపిస్తే న్యాయపరమైన సమస్యలు పరిష్కరించి పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా పట్టణ ప్రజలకు గుదిబండగా మారిన సర్వే నెంబర్ 817, 727, 999, 444 తదితర సర్వే నెంబర్ల రిజిస్ట్రేషన్‌లను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. 20 ఏండ్లుగా ఏ నాయకుడు గెలిచినా పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచకు ఒక కొత్త పరిశ్రమ కూడా తీసుకు రాలేకపోయారని అన్నారు. ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. తనను గెలిపిస్తే యువతకు కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉద్యోగాలు పొందడానికి శిక్షణ ఇస్తామన్నారు. రిటైర్డు ఉద్యోగుల కార్యాలయానికి వెళ్లి వారి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్ దొర, పట్టణ అధ్యక్షులు కె.ప్రవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కేసపాక వెంకట రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కేతిని కుమారి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.




# ఎర్రసాని కాలువ బాగు చేయించండి

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 26, ప్రభాత వార్త**



భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలం చంద్రాలగూడెం, రేగుల గూడెం, తుమ్మలగూడెం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎర్రసాని చెరువు నిర్మించింది. పంటల చేలకు కాలువలు కూడా నిర్మించింది. తర్వాత కాలంలో చెరువులో పూడిక ఏర్పడి నీరు ఎక్కువ నిల్వ లేకుండా పోయింది. క్రమంగా కాలువలు కూడా పూడిపోయాయి. కాలువలో చెత్త, చెదారం పేరుకుపోయి పంట పొలాలకు నీరు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులు మాట్లాడుతూ ఎర్రసాని చెరువులో పూడి తీయించాలని, కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్త , చెదారం తొలగించాలని ఎమ్మెల్యేకు ఎన్నికసార్లు మొరపెట్టుకున్నా ఇదిగో, అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల గోడు పట్టించుకోని ఎమ్మెల్యే ఓట్లు కోసం మా ఊరు వచ్చినపుడు రానివ్వబోమని వారు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎర్రసాని చెరువు పూడిక తీయించి, కాలువలు బాగు చేయించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కొరసా రాంబాబు, కొరసా సూరమ్మ, వజ్ర లక్ష్మీ, కల్తి భూపతి, కల్తి బుచ్చమ్మ, కొరసా హనుమంతు, కుంజ చెంచయ్య, కొరసా బాబు, కొరసా పట్టాభి, కృష్ణ, బక్కయ్య నరసింహా, రమేష్ పాల్గొన్నారు.

# ఇది భూమి పుత్రుడికి బూతు పురాణానికి జరుగుతున్న యుద్ధం

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



నేను ఖమ్మం భూమి పుత్రుడను అని, నేడు భూమి పుత్రుడికి బూతు పురాణంకు జరుగుతున్నయుద్ధం అని ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 29వ డివిజన్ సుందరయ్య నగర్‌లో గ్రానైట్ సంఘం జిల్లా నాయకుడు పారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. త్రీ టౌన్‌లో స్వేచ్ఛావాయువును పీల్చాలని మంచి వాతావరణం ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే గొల్లపాడు ఛానల్‌ను అభివృద్ధి చేసి ఆధునీకరణ చేశామన్నారు. ఇక్కడ మార్కెట్‌పై ఆధారపడ్డ వ్యాపారులు, కార్మికులు, కర్షకులు, దడవాయులు, దినసరి కూలీలు ఇలా అనేక వర్గాలు జీవనోపాధి సాగిస్తున్నాయని అన్నారు. అలాంటి వారి కడుపు నింపే మార్కెట్‌ను ఇక్కడ నుండి తొలగించాలని రాజకీయ చేసింది నువ్వు కాదా .. దాన్ని అడ్డుకుని నేను ఇదే మార్కెట్ ఇక్కడే ఉంచి మంత్రి అయినంక రూ.10కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశామని వివరించారు. గతంలో త్రీటౌన్ అంటే పేదల నివాస ప్రాంతంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే ప్రాంతంలో పిలువబడేదని, కానీ నేడు త్రీ టౌన్‌లో వైభవం తీసుకువచ్చి అన్ని వసతులు, సౌకర్యాలు తెచ్చామని, ముఖ్యంగా గొల్లపాడు ఛానల్ అభివృద్ధి ద్వారా త్రీ టౌన్ నేడు ఖమ్మంలో అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో త్రీ టౌన్ కూడా ఉందన్నారు. డీసీసీబీ బ్యాంక్‌లో రైతుల సొమ్ము, ప్రజల సొమ్ము పందికొక్కులు లాగా తిని బ్యాంకును ముంచితే నేడు బీసీ బిడ్డ నాగభూషణంను చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించి నేడు లాభాల బాటలోకి తీసుకొచ్చినం అని అన్నారు. ఈ సమ్మేళనంలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, యర్రా అప్పారావు, రుద్రగాని ఉపేందర్, ముక్కాల రాజేష్, పారా ఉదయ్, జాబితెట్టి శ్రీనివాస్, త్రీ టౌన్ ఇంచార్జ్ టీవీ బాబు, పల్లి ఉపేందర్, తదితరులు ఉన్నారు.



# రామవరం కమ్యూనిటీ హాల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి

**కొత్తగూడెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరం కమ్యూనిటీ హాల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని టిబిజికెఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ కొత్తగూడెం ఏరియా జీఎం శాలెం రాజుకు వినతి పత్రం అందజేశారు. గతంలో నిర్మించిన ఈ కమ్యూనిటీ హాల్‌లో వసతుల కొరత ఉన్నదని, డైనింగ్ హాల్‌లో చుట్టూ కంచె లేకపోవడంతో శుభకార్యాలు చేయాలంటే జంతువులు, కోతులతో ఇబ్బందిగా ఉందని తెలిపారు. సీలింగ్ ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఓపెన్ గ్రౌండ్‌లో స్టేజి ఏర్పాటు చేయాలని, కారు, బైక్ పార్కింగ్‌కు ఎదురుగా ఉన్న పాత ఇండ్ల కూల్చి వేసి పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకు జీఎం సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీమంత్రి తుమ్మలకు ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**

ఖమ్మం నగరంలోని 25వ డివిజన్‌లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కాంగ్రెస్ నాయకులు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా తుమ్మలకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సీటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావిద్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు, డివిజన్ మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావులు మాట్లాడుతూ .. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు తుమ్మల




నాగేశ్వరరావు ఖమ్మం నుండి పోటీ చేస్తున్నారని తెలిపారు. 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభలో మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిందని, సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను తెలియపరుస్తూ దసరా పండుగకు కానుకగా ఆడపిల్ల వివాహం చేసుకుంటే నగదుతో పాటు తులం బంగారు ఇస్తామని, అదేవిధంగా ప్రతి మహిళలకు నెలకు రూ.2500, గ్యాస్ సిలిండర్ రూ.500లు ఇచ్చే పథకాలను వివరించారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పేద ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కమరతపు మురళి, వి.నమశ్శివాయ వల్లెబోయిన నరసయ్య, కల్లూరి సోమనాథం, బచ్చు మధు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి పూర్ణ, సెక్రటరి రాధాకృష్ణ, ఎస్కే కాజా, మహ్మద్ జానీ, బండారి శ్రీనివాసరావు, ఆర్.కృష్ణ, ఎం.నాగభూషణం, వెంకన్న మహిళలు, గోనె రమాదేవి, ఎస్కే మల్సూర్ బీ, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ కూపన్ పట్టు .. క్రాకర్స్ బాక్స్ కొట్టు ..!

**-అనుమతులు నిల్ .. నిల్వలు ఫుల్**
**-బహిరంగంగా అక్రమ క్రాకర్స్ వ్యాపారం**
**-జనావాసాల మధ్య భారీ మందుగుండు సామాగ్రి నిల్వలు**
**-గత సంవత్సరం విస్ఫోటనం జరిగిన ప్రాంతంలోనే భారీ నిల్వలు**
**-గిఫ్ట్ బాక్స్ కథ వెనుక రహస్యం ఏమిటి ?**
**-ఐటీసీ దీపావళి ఇనామ్ నా ..? ఎన్నికల ఇనామ్ నా ..?**
**-సేఫ్టీ అనుమతులు తప్ప .. అక్రమ నిల్వలతో తనకు సంబంధం లేదంటున్న అగ్నిమాపక అధికారి**
**-అక్రమ నిల్వలపై సమాచారం లేదంటున్న స్థానిక ఎస్సై**




దీపావళి క్రాకర్ ప్యాకెట్ ఇచ్చే అడ్రస్ :

శ్రీ బత్తుల నరసింహారావు గారి బిల్డింగ్,
ముత్యాలమ్మ పేట,
యస్.టి.ఆర్. విగ్రహం దగ్గర,
సారపాక.

నోట్: కూపన్ తీసుకున్న వారు వెంటనే వెళ్లి క్రాకర్స్ ప్యాకెట్ తీసుకోగలరు.

**భద్రాచలం(సారపాక?), ప్రభాతవార్త :**
ప్రముఖ పారిశ్రామిక ప్రాంతం అయిన సారపాక గ్రామపంచాయతీలో జనావాసాల మధ్య భారీ స్థాయిలో దీపావళి మందుగుండు సామాగ్రి నిల్వ ఉంచి ఐటీసీ ఉద్యోగులకు విక్రయిస్తున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... ఐటీసీ సంస్థ ప్రతి సంవత్సరం దీపావళి కానుకగా సంస్థ ఉద్యోగులకు క్రాకర్స్ బాక్స్‌ను గిఫ్ట్‌గా ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. ఇట్టి క్రాకర్ బాక్స్‌ను దీపావళి మూడు రోజులు సమయం ముందు మొదలు పెట్టి అనుమతులు పొందిన క్రాకర్స్ దుకాణం ద్వారా అందించడం ప్రతి సంవత్సరం జరుగుతుంది. కానీ ఈ సంవత్సరం దీపావళికు 15 రోజుల ముందు నుండే ఎటువంటి అనుమతులు లేని ఒక వ్యక్తి ఇంటి వద్ద నిల్వ ఉంచి ఉద్యోగస్తులకు కూపన్‌లు పంపిణీ చేసి తద్వారా క్రాకర్స్ బాక్స్‌ను తీసుకోవాల్సిందిగా నోటీసు బోర్డులో ఆదేశాలు జారీ చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. దీపావళికి 15 రోజుల ముందు నుండే జనావాసాల మధ్య నిల్వ ఉంచి దీపావళి మందు గుండు సామాగ్రిని అందించడం వెనుక అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అయితే ఇట్టి క్రాకర్స్ బాక్స్‌కు ఉద్యోగుల నుండి బహిరంగ మార్కెట్ ధరకే జీతం నుండి నగదును కట్ చేసి ఇస్తున్నారు. దీనిపై మా డబ్బులతో మాకు క్రాకర్స్ బాక్స్‌ను ఇస్తూ ఐటీసీ సంస్థ ఫ్రీగా గిఫ్ట్ బాక్స్ ఇచ్చినట్లు బడాయిలు చెప్పుకోవడంపై ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**-గత సంవత్సరం విస్ఫోటనం జరిగినా ప్రాంతంలోనే భారీ నిల్వలు**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పారిశ్రామిక ప్రాంతంకు చెందిన ముత్యాలంపేట ప్రాంతంలో ఐటీసీ సంస్థ ఇచ్చిన కూపన్‌లు తీసుకుని వెళ్ళి ఒక వ్యక్తికి ఇచ్చి క్రాకర్స్ బాక్స్ తీసుకోమని సంస్థ ఉద్యోగులను ఆదేశించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గత సంవత్సరం ఇదే ప్రాంతంలో ఒక సుతారి మేస్త్రీ ఇంటి వద్ద దీపావళి మందుగుండు సామాగ్రి నిల్వలు ఉంచి విక్రయాలు జరుగుతుండగా భారీ విస్ఫోటనం జరిగి అతని భార్య చనిపోవడమే కాక అతను, కుమారుడు తీవ్రగాయాల పాలైన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సుమారు సంవత్సరం క్రితం అదే ప్రాంతంలో ఐటీసీ సంస్థకు సంబంధించిన వ్యక్తి క్రాకర్స్ బాక్స్‌ను నిల్వలు ఉంచడంపై ఆ ప్రాంత ప్రజలు ఏ నిమిషం ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారుల నుండి అనుమతులు తీసుకుని జనావాసాలకు దూరంగా నిల్వ ఉంచి విక్రయించాల్సిన మందుగుండు సామాగ్రిని జనావాసాల మధ్యన బహిరంగంగా ఉంచి విక్రయిస్తుంటే అటు అధికారులు కానీ, ఇటు ఐటీసీ ఉన్నతాధికారులు కానీ చీమకుట్టినట్లు కూడా లేకపోవడంపై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

**-గిఫ్ట్ బాక్స్ కథ వెనుక రహస్యం ఏమిటి ?**

రాష్ట్రం మొత్తం సార్వత్రిక ఎన్నికల సందడిలో మునిగిపోగా రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించడానికి రకరకాల మార్గాలను ఎంచుకుంటూ డబ్బునే ప్రధానంగా పనిచేస్తున్నాయి. అయితే దీపావళికి మూడు రోజుల ముందు ఇవ్వాల్సిన క్రాకర్స్ బాక్స్‌లు ఐటీసీ సంస్థ కూపన్‌ల ద్వారా 15 రోజుల ముందు నుండే ఇవ్వడం వెనుక రాజకీయ నాయకుల హస్తం ఏమైనా ఉందా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఐటీసీ సంస్థ ఇచ్చే క్రాకర్స్ బాక్స్‌లు విక్రయం వెనుక ఒక అధికార పార్టీ నాయకుడి హస్తం ఉన్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అతని అండదండలతోనే ఎటువంటి అనుమతి లేకుండా బహిరంగంగా జనావాసాల మధ్య దీపావళి మందుగుండు సామాగ్రి నిల్వలు ఉంచినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు వ్యక్తికి, ఐటీసీ సంస్థ ప్రతినిధులకు మధ్య స్నేహపూర్వక సంబంధాల నేపథ్యంలోనే క్రాకర్స్ బాక్సుల నిర్వహణ బాధ్యతలను అప్పగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రాకర్స్ బాక్సుల పంపిణీ దీపావళి సందర్భంగా ఐటీసీ సంస్థ ఇస్తున్న ఇనామ్ నా .. లేక సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఇస్తున్న ఇనామ్ నా .. అని అనేకమంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**-సేఫ్టీ అనుమతులు తప్ప .. అక్రమ నిల్వలతో తనకు సంబంధం లేదంటున్న అగ్నిమాపక అధికారి**

బాణాసంచా సామాగ్రి విక్రయించాలంటే సంబంధిత వ్యక్తి అనుమతుల కోసం స్థానిక రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, మున్సిపల్ శాఖ అధికారులు ధరఖాస్తు చేసుకుని వారి అందరి అనుమతితో రెవెన్యూ డివిజన్ అధికారికి ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తి అనుమతుల పరిశీలన అనంతరం రెవెన్యూ డివిజన్ అధికారి జిల్లా కలెక్టర్ అనుమతుల కొరకు సిఫార్సు చేయడం జరుగుతుంది. దీపావళి పండుగకు సుమారు మూడు రోజుల ముందు అనుమతులను కల్పిస్తూ అటువంటి బాణాసంచా దుకాణాలను జనావాసాలకు దూరంగా నిర్మానుష్య ప్రదేశంలో ఒకే చోట అందరూ ఏర్పాటు చేసుకునేటట్లు అనుమతులు కల్పిస్తారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా సారపాక గ్రామపంచాయతీలో ముత్యాలంపేట ఏరియాలో బహిరంగంగా బాణాసంచా సామాగ్రి జనావాసాల మధ్య విక్రయిస్తున్నారని ప్రభాతవార్త భద్రాచలం అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్తే ... అటువంటి అనుమతులకు తనకు ఎటువంటి సంబంధం లేదని బాణాసంచా విక్రయాల అనుమతి కొరకు ధరఖాస్తు చేసుకుంటే అగ్నిమాపక నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం లేదా నిరాకరించడం వరకే తన బాధ్యత అని తెలియజేశారు.

**-అక్రమ నిల్వలపై సమాచారం లేదంటున్న స్థానిక ఎస్సై**

సారపాక పారిశ్రామిక ప్రాంతంలో ఐటీసీ సంస్థ ఇస్తున్న కూపన్‌లను తీసుకుని జనావాసాల మధ్య నిల్వలు ఉంచి బహిరంగంగా విక్రయిస్తున్న బాణాసంచా సామాన్ల సమాచారంపై స్థానిక ఎస్సై రాజ్‌కుమార్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా ... అటువంటి సమాచారం మా దృష్టికి రాలేదని, జనావాసాల మధ్యఎటువంటి అనుమతులు లేకుండా బాణాసంచా సామాగ్రి విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తక్షణమే దీనిపై పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

తక్షణమే జనావాసాల మధ్య భారీ స్థాయిలో నిల్వ ఉంచిన బాణాసంచా సామాగ్రిని సీజ్ చేసి జనావాసాల నుండి తరలించాలని, ఇటువంటి చర్యలకు పూనుకున్న సదరు వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని భయాందోళనలో ఉన్న ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పంటలన్నింటినీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**-ఏఐపీకేఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
ఏఐపీకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథ ఖమ్మం కార్యాలయంలో గురువారం రాష్ట్ర అధ్యక్షుడు రాయల చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెచ్చెల రంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్‌లు మాట్లాడుతూ .. 2023 -2024 సంవత్సరంలో ఖరీఫ్ పంటలన్నింటికి ఎం.ఎ.ఎస్ స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపాదికన నిర్ణయించి ప్రభుత్వ సంస్థల ద్వారానే కొనుగోలు చేయాలని, ప్రతి మార్కెట్‌లో మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుకు అందుబాటులో ఉండే విధంగా పంచాయతీ కేంద్రాలలో ఏర్పాటు చేయాలని, ప్రైవేటు వ్యాపారుల కొనుగోళ్ళను అరికట్టాలని, అక్రమ కొనుగోలు దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సరిగ్గా వర్షాలు పడక రైతులు నష్టబోయి ఉన్నారని, ఈ పరిస్థితుల్లో విత్తనాల, ఎరువులపై ప్రభుత్వ సబ్సిడీలు ఎత్తివేయడంతో రైతులపై పెట్టుబడి భారీ తీవ్రంగా పడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన కాకుండా, అసమగ్రమైన ఖర్చులను ఆధారం చేసుకుని, కనీస మద్దతు ధరలు మాత్రమే ప్రకటించిందని, ఈ ధరలు రైతులకు గిట్టుబాటు కావని, గత 2,3 ధాన్యం కొనుగోలు సీజన్‌లో రైస్ మిల్లు యజమానులు అధికారులతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కుమ్మక్కై రైతుల వద్ద క్వింటాకు 10,15 కిలోల తరుగు పేరుతో రైతుకు నష్ట కలిగించారని అన్నారు. ఈ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలలో జిల్లా కలెక్టర్‌లు దృష్టి సారించి రైతులకు నష్టం కలిగించకుండా



చూడాలని కోరారు. అదేవిధంగా పత్తి మార్కెట్‌లో అనేక రకాల సాకులు చూపించి కృత్రిమంగా ధరలు తగ్గించే వ్యాపార సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించాలని, లేదా రాష్ట్ర ప్రభుత్వమైనా తెలంగాణ రైతులను ఆదుకొనుటకు బోనస్ పేరుతో గానీ, సలహాదారు పేరుతో గాని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధరలకు కొంత సొమ్ము జతచేసి, ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. లేకపోతే రైతుల ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉందని, కావున ఖరీఫ్ సీజన్ పంటలను కొనుగోలు చేయుటకు తగిన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యుడు గుమ్మడి నర్సయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నంది రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## గుర్రం కుటుంబాలను కలిసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
ఖమ్మం నగరంలోని ప్రముఖ మాల్ జీవీ మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు, వారి సోదరులు గుర్రం నర్సింహారావు, గుర్రం అశోక్‌కుమార్‌ల కుటుంబాలను ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. రానున్న ఎన్నికల్లో తనకు పూర్తి మద్దతు తెలిపి తనను గెలిపించాలని కోరారు.

# పాలేరు ప్రజలకు పెద్ద పాలేరుగా పనిచేస్తానన్న మాట ఏమైంది

**-ఖమ్మంలో పోటీ చేస్తా అనడంతో మీకు నిలకడ లేదని అర్ధమవుతుంది**
**-బీసీలకు పదవులు ఇవ్వడం అంటే మీ దృష్టిలో వారు అసమర్థులా ..?**
**-ప్రజాస్వామ్యంలో అందరికీ పాలించే హక్కు ఉంది**
**-మార్కెట్‌ను తరలించాలని అన్ని విధాలా ప్రయత్నించారు**
**-బీఆర్ఎస్ గెలుపు తథ్యం**
**-ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
ఖమ్మం నగరంలోని 33వ డివిజన్ నందు గీత వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. పాలేరులో ప్రజలకు పెద్ద పాలేరుగా పనిచేస్తానన్న వ్యక్తి ఖమ్మంలో పోటీ చేస్తా అనడంతో మీకు నిలకడ లేదని అర్ధమవుతుందని అన్నారు. పాలేరుకు పెద్ద పాలేరుగా పనిచేస్తా అన్న నువ్వు ఇప్పుడు ఎవరికి పాలేరు లాగా పనిచేస్తున్నావని ప్రశ్నించారు. కేసిఆర్ కానీ, నేను కానీ అసమర్థులకు పదవులు ఇచ్చామని చెప్తున్నారని, బీసీలకు పదవులు ఇవ్వడం అంటే మీ దృష్టిలో వారు అసమర్థులా ..? బీసీలకు ఇస్తే అసమర్థులాని ప్రశ్నించారు. అలాంటి వివక్ష మీకెందుకు ఉంది. కులాల ప్రస్తావన ఎందుకు వస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యం అందరికి పాలించే హక్కు ఉందని గుర్తుంచుకోవాలని అన్నారు. మీ పక్కన ఉన్నవాళ్లంతా పోటు గాళ్ళా ..? డీసీసీబీ బ్యాంకును నిండా ముఇంచిన వ్యక్తులు మీ పక్కాన లేరా .. అక్రమార్కులు, రౌడీ షీటర్‌లు కదా మీ పక్కన ఉన్న వాళ్ళంతా అని మండిపడ్డారు. మీలాంటి అహంకారంతో ఉన్న వాళ్ళను ప్రజలు ఎప్పుడూ ఆశీర్వదించరని, ఖమ్మం ప్రజలు ఆత్మగౌరవం కోరుకుంటారు తప్ప అహంకారం కాదని అన్నారు. మీ అహంకారంతో కాంగ్రెస్ పార్టీ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిని ఎలాంటి పదజాలంతో తిట్టావో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుందని, అది విన్న ప్రజలు అయ్యా తుమ్మల ఏంటయ్య ఆ బాషా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంగతి మీకు తెలియదా అని ప్రశ్నించారు. దళిత మహిళా, బీసీ ప్రజాప్రతినిధులను మీరు పిలిచే విధానం ఎవరికి తెలియదు .. ఖమ్మంలో మీరంటే ప్రజలు చీదరించుకుని ఇక్కడ నుండి నిన్ను తరిమేశారని అన్నారు. ఇంకా సిగ్గు లేకుండా మళ్ళీ ఇదే ఖమ్మం ప్రజల మధ్యకు వస్తున్నావు అని ఎద్దేవా చేశారు. ఖమ్మం నగరం మాకు ఓన్లీ ఆప్షన్ మీ ఆప్షన్ ఎక్కడ సీటు ఖాళీ ఉంటే అక్కడికి వెళ్తారని అన్నారు. ఇంటింటికి నీళ్ళు తెచ్చిన అని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని, ప్రజలకు ఇంటింటికి త్రాగునీరు ఇచ్చింది నువ్వా ...? బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి రూ.350కోట్లతో త్రాగునీరు ఇచ్చిందని, నీ ఇంట్లో నుండి నువ్వు ఉన్న పార్టీ ఇవ్వలేదని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చిందని, ప్రజాధనంతో ప్రజల కోసం మంజూరు చేసిన పథకం మిషన్ భగీరథ, మీ వల్ల వచ్చింది కాదని, మీరు తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. ఇక్కడి నుండి మార్కెట్‌ను తరలించాలని ప్రయత్నాలు చేయలేదా అని, ఇక్కడ కార్మికులు, కర్షకులు, కూలీలను నట్టేట ముంచాలని ప్రయత్నాలు చేసింది నువ్వు కాదా .. ఆ నింద నా మీద వేసి చేతులు దులుపుకోవాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్నా .. అప్పుడే స్పష్టం చేశాను నా గొంతులో ప్రాణం ఉండగా మార్కెట్‌ను ఇక్కడి నుండి పోనివ్వనని ఆనాడే స్పష్టం చేశానని పేర్కొన్నారు. అనంతరం గీత వెంకన్న మాట్లాడుతూ .. ఖమ్మం నగరంలో ఎన్నడూ లేని అభివృద్ధి నేడు పువ్వాడ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఇక్కడి నుండి మార్కెట్‌ను తరలించాలని కొందరు తీవ్ర ప్రయత్నం చేశారు కానీ ఆ ప్రయత్నాలను తిప్పికొట్టిన వ్యక్తి పువ్వాడ అజయ్‌కుమార్ అని అన్నారు. వ్యవసాయ మార్కెట్‌ను ఇక్కడి నుండి తరలించడం ద్వారా ఇక్కడ ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్న అజయ్‌కుమార్‌ను బధనం చేసే ప్రయత్నాలు చేశారని అన్నారు. మార్కెట్‌ను పాలేరుకు తరలించాలని నాడు తుమ్మల నాగేశ్వరరావు, విశ్వ ప్రయత్నం చేశారని చెప్పారు. దాన్ని అడ్డుకుని మన మార్కెట్ ఇక్కడే ఉండే విధంగా వారు చేసిన ప్రయత్నం మరచిపోకూడదని అన్నారు. ఖమ్మం త్రీటౌన్‌లో నివాసం ఉంటున్న ప్రజలు నేడు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఒకప్పుడు ఇక్కడ ఉండడానికి ప్రజలు జంకే వారని, కానీ నేడు ఇక్కడ ఉండాలంటే ఆసక్తి చూపుతున్నారని, ఇదంతా ఇక్కడ జరిగిన అభివృద్ధే కారణం అని అన్నారు. ఈ సమ్మేళనంలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్నికృష్ణరావు, మెంతుల శ్రీశైలం, మలిశెట్టి వెంకటేశ్వర్లు, పారా నాగేశ్వరరావు, సోమ నరేష్, వేములపల్లి వెంకన్న, మన్నెం కృష్ణ, నున్నా మాధవరావు, కార్పొరేటర్ తోట ఉమా వీరభద్రం, తదితరులు ఉన్నారు.






## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను చిత్రకూట మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## దుమ్ముగూడెంలో పర్యటించిన డీపీవో లక్ష్మీరమాకాంత్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**







భద్రాద్రికొత్తగూడెం జిల్లా డీపీవో లక్ష్మీరమాకాంత్ గురువారం దుమ్ముగూడెం మండలంలోని పర్యటించి పలు గ్రామపంచాయతీ కార్యాలయాలను సందర్శించారు. మండల పరిధిలోని తూరుబాక, వములకపాడు, మహదేవపురం, ఆర్లగూడెం, లచ్చిగూడెం మారాయిగూడెం తదితర గ్రామపంచాయతీలను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలలో నిర్మించిన డంపింగ్ యార్డ్‌లను పరిశీలించి తడిచెత్త, పొడిచెత్త నిర్వహణ, శానిటేషన్ నిర్వహణ, ప్రతి రోజు నిర్వహించాలని, సిబ్బందికి సూచించారు. మారాయిగూడెం గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, పలువురు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్లోబల్ టీచర్ అవార్డు 2023కు ఎంపికైన బెక్కంటి

**-ఏకేఎస్ ఫౌండేషన్ ప్రకటించిన గ్లోబల్ టీచర్ అవార్డుకు ఎంపికైన భద్రాచలం వాసి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

అంతర్జాతీయం స్థాయిలో 50 దేశాల ప్రతినిధుల ప్రాతినిధ్యంతో ఏకేఎస్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన గ్లోబల్ టీచర్ అవార్డు 2023కు భద్రాచలానికి చెందిన, దుమ్ముగూడెం మండలం బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాస్‌ను ఏకేఎస్ ఫౌండేషన్ గ్లోబల్ టీచర్ అవార్డు 2023కు ఎంపిక చేసింది. ఈ అవార్డును నవంబర్ 4వ తేదీన న్యూఢిల్లీలో జరిగే 50 దేశాల ప్రతినిధులు పాల్గొనే గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెస్ట్ -2023 లో అందించనుంది. ఈ అవార్డుతో పాటు అవార్డు ట్రోఫీ సర్టిఫికేట్, మెడల్, విన్నర్స్ వెబ్‌సైట్‌లో వారు పొందుపరచనున్నారు. భద్రాచలం ఏజెన్సీకు చెందిన ఉపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు గతంలో రాష్ట్రపతి అవార్డు, ఆట జాతీయ అధ్యక్షుడిగా ఈ గ్లోబల్ టీచర్ అవార్డుకు ఎంపిక అవ్వడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావును అభినందించారు.

## భద్రాద్రి దేవస్థాన అధికారులపై జరిగిన దాడికి టీఎన్‌జీవోస్ నిరసన

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఇటీవల భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానానికి చెందిన భూముల్లో హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుండగా పురుషోత్తపట్నానికి చెందిన ఆక్రమణదారులు దేవస్థాన అధికారులపై దాడి చేసిన సంఘటనపై తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు తమ సంఘీభావం తెలిపి నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ నాయకులు మాట్లాడుతూ .. దేవస్థాన భూములను ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకోవడానికి దేవస్థాన అధికారులకు తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, అదే తరహాలో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం భూములను ఆక్రమణ దారుల నుండి స్వాధీనం చేసుకోవడానికి కంకణబద్దులం అవుతామని, ఈ పోరాటానికి స్థానికులు అందరూ కూడా సహకరించాలని అన్నారు. దేవస్థాన అధికారులపై, అర్చకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి టీఎన్‌జీవోస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ కటుకూరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ, ట్రెజరర్ పడిగ నరసింహారావు, లింగమూర్తి, ప్రసాద్, అంజిబాబు, పుల్లారావు, బ్రహ్మారావు, భాస్కర్, అన్వర్, విజయ్‌కుమార్, శ్రీదేవి, చంద్రకళ, శ్రీనివాస్, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

**-పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి**

**- మణుగూరు పోలీస్ శాఖ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26 :*



మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు రక్తదాన శిబిరాన్నిని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడాలన్నారు. పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి అని అన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు లేకచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ బ్లడ్‌డోనేషన్ క్యాంప్‌లో సుమారు 100 మంది రక్తం సేకరించడం జరిగిందన్నారు. తొలుత మణుగూరు సీఐ ఏ.రమాకాంత్, ఎస్సై రాజేష్‌లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం సీఐలు ఏ.రమాకాంత్, శివప్రసాద్, ఎస్సై రాజేష్, డాక్టర్ మధుసుదన్‌రావు, డాక్టర్ శశిధర్, లయన్స్‌క్లబ్ సభ్యులు పిల్లారిశెట్టి హరిబాబు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, ఎన్. ముత్యాలరావు, యం. నాగేశ్వరరావు, గంటా రమేష్, రాధకృష్ణ, గుప్తా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్రలకు ఓటమి తప్పదు

*పినపాక, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

రైతుబంధు నిలిపేయాలనడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరాకాష్ట అని సంక్షేమ పథకాలు ఆపాలనే కాంగ్రెస్ కుట్రలకు ప్రజలే బుద్ధి చెబుతారని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు సతీష్ రెడ్డి మండిపడ్డారు. మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ రైతుబంధు పథకాన్ని నిలపేయాలని కాంగ్రెస్ ఈసికి ఫిర్యాదు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు తిరగబడాలని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను నిలదీయాలని ప్రజలకు పిలునిచ్చారు. రైతు బంధు నిలిపేయాలంటారు, ఉచిత విద్యుత్ అవసరం లేదంటారు, మిషన్ భగీరథ కూడా ఆపేయాలని అనేలా కాంగ్రెస్ తీరు ఉందని మండి పడ్డారు. ఈ సమావేశంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘం చైర్మన్ రవిశేఖర్ వర్మ, వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, నియోజకవర్గ బిసి నాయకులు యగ్గడి శ్రీరామ్, కొండేరు రాము, వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటీసీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మేపరిస్థితిలేదు

**-రైతుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్**

**-ప్రజా సంక్షే పథకాలు ఆపేలా కుట్రలు**

**-ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26 :*

ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మేపరిస్థితుల్లో లేరని, రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్‌అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతులకు రైతు బంధు డబ్బులు ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ చూస్తుంటే ముందస్తుగానే ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాణిక్యం రావ్‌ఠాక్రేలు ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసి పిర్యాదు చేసినట్లు తెలిపారు. రైతుల పట్ల కాంగ్రెస్‌కు నీచమైన అలోచన ఉందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను ఆపాలనే కుట్రం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ వాళ్లను నమ్మితే అన్ని సమస్యలే మళ్లీ రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టుల నిర్మాణం చేసి క్రొగా మర్ని ప్రాజెక్టు నిర్మాణం చేస్తుందన్నారు. ప్రజా, రైతు సంక్షేమ బీఆర్ఎస్ ప్రభుత్వం అని, అద్భుతమైన ఎన్నికల మ్యానిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ తయారు చేయడం జరిగిందని, అన్ని వర్గాలకు మేలు జరిగేలా మ్యానిఫెస్టో ఉందన్నారు. ప్రజలు మంచి చేసేవారికి అండగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం అని, కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అన్నారు. వంద శాతం రైతు బంధు పథకం ద్వారా రైతుకు ఎకరానికి రూ.16వేలు అందజేస్తామన్నారు. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామ రక్ష అని, ఇచ్చిన మాట ప్రకారం మ్యానిఫెస్టోను అమలు చేస్తారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని అన్నారు.

## కంపెనీ క్వార్టర్స్‌కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా యంవీటీసీ కార్యాలయం నందు కంపెనీ క్వార్టర్స్ ఎలాట్మెంట్ ప్రక్రియ నిర్వహించారు. హౌస్ ఎలాట్మెంట్ కమిటీద్వారా సీ-2 క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఖాళీగా ఉన్న 22 క్వార్టర్స్ కేటాయింపు కోసం 68 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నట్లు,34 మంది ఉద్యోగులు కౌన్సిలింగ్‌కు హాజరుకాగా 22 మంది ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య, ఏరియా అధికారులు డి. వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, పి. శైలజ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు కార్యక్రమం

*అశ్వాపురం,అక్టోబర్26,ప్రభాతవార్త.*



గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు కార్యక్రమాన్ని గురువారం మండలకేంద్రంలో పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ హాజరై ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని,పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రేగా కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ నయీమ్,పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాసాల రమేష్,శివారపు డాక్టర్ బాబు,గాదె వెంకటేశ్వర్లు,జూపెల్లి కిరణ్,జక్కుల సందీప్,రాయపూడి అశోక్,మామిడాల శివ,కాలవ విజయ్‌రాజు,కోంల్రు సురేష్,జెన్నీ రాజశేఖర్,మురుగన్,కరకాపల్లి దేవిడ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

*భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్26*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని గడ్డిగానిపల్లి 1వ వార్డుకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో డీసీసీ అద్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లూరి సమ్మయ్య, ఇస్లావత్ దేవన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ ప్రచారం

*భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్26*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మానిఫెస్టో పత్రాన్ని ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి వివరిస్తూ 5, 23, 25 వార్డులలో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర సాయిరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, వార్డు కౌన్సిలర్ మేకల రజితమల్లేష్, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం కుమార్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఎండి ఇర్ఫానీ, మాజీ సర్పంచ్ ఆకుల మల్లేష్‌గౌడ్, గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్‌పటేల్, పీఏసిఎస్ డైరెక్టర్ బెడ్డల పోశం, యూత్ నాయకులు పెసరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం చేసిన కీర్తిరెడ్డి

*భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్26*

భూపాలపల్లి బీజేపీ నియోజక వర్గ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి గురువారం పట్టణంలోని పలు వాడలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీజేపీ భరోసా యాత్రలో భాగంగా గడపగడపకు తిరుగుతూ కాసీంపల్లి గ్రామంలో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, పట్టన అద్యక్షులు సామల మదుసూదన్‌రెడ్డి, నాయకులు దొంగల రాజేందర్, వేశాల సత్యవతి, మందల రఘునాథ్‌రెడ్డి, దొంగల కుమార్, నాంపల్లి కుమార్, తుమ్మెటి రాంరెడ్డి, మామిడి పవన్,జోరు కృష్ణ, శివనాత్రి వేణు తదితరులు పాల్గొన్నారు.



# కలశతీర్థంతో వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామికి తిరుమంజన సేవ





గార్ల, అక్టోబర్26 ప్రభాతవార్త: వేదపండితుల వేదమంత్రాల, సన్నాయి మేళతాళాల నడుమ స్థానిక పాఖాల యేటి గంగాజలం బిందే తీర్థంతో గురువారం స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిగా శ్రీవేంకటేశ్వరస్వామికి అభిషేకం (తిరుమంజనసేవ) చేసి పెండ్లీకుమారునిగా వైభవంగా ముస్తాబు చేశారు. తిరుమల తిరుపతి నుండి స్వయానా వేంకటేశ్వరస్వామి వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపాన కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి శుక్రవారం నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్స వాలను పురస్కరించుకొని స్వామివారికి కలశతీర్థం తీసుకరావడం ఆనవాయితీ వస్తుంది. ఉదయం గం.7లకు దేవాదాయ ధర్మదాయశాఖ జిల్లా కార్యనిర్వాహణ అధికారిణి నందనం కవిత, ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటి సభ్యులు, మేజర్‌పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, అర్చకులతో కలిసి సన్నాయి, మేళతాళాలతో పాఖాలయేటిని చేరుకున్నారు. ఈసందర్భంగా వేదపండితులు వేదమంత్రాలు ఉచ్చారణతో ప్రత్యేక పూజలు నిర్వహించి కలశతీర్థం గంగాజలాన్ని బిందేతీర్థంగా తీసుకొని ప్రధాన పురవీధుల గుండా ప్రదర్శించుకుంటు గోవిందనామ సంకీర్తనలతో శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని చేరుకున్నారు. 10గంటలకు ఆలయంలో సన్నాయి, మేళతాళాలు నడుమ వేదపండితులు వేదమంత్రాలతో శ్రీదేవి, భూదేవి గోదాసమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం (అభిషేకం) జరిపించారు. పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో వైభవంగా అలంకరించి పెండ్లీకుమారునిగా ముస్తాబు చేశారు. మర్రిగూడెం స్వామివారి ఆలయ కల్యాణమండపంలో 28న శనివారం శ్రీదేవి, భూదేవి, లతో కన్నుల పండువగా నిర్వహించనున్న తిరుకళ్యాణమహోత్స వానికి 27న సాయంత్రం స్థానిక ఆలయం నుండి మేళతాళాలతో ప్రత్యేక రథంపై బయలు దేరనున్నారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, వరుచూరి కుటుంబరావు, పుల్లఖండం శ్రీనివాసగుప్తా, పుల్లఖండం కనకశేఖరం తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచార కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, వోబిలిశెట్టి కృష్ణ, వేదపండితులు, వంశపారంపర్య అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, సత్యనారాయణస్వామి, భక్తులు, తదితరులున్నారు.

# రైతు బంధు... దళిత బంధులను నిలిపివేయాలంటూ చేసిన ఫిర్యాదులపై భగ్గుమన్న నిరసనలు

**- లాభం ఏవరికి..? నష్టం ఏవరికి..? రేవంత్ దిష్టిబొమ్మల దగ్ధం**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తినే నోటి కాడి బుక్క.. ఎదుటివారు ఏవరు గుంజుకున్న.. నోట్లోకి పోకుండా అడ్డుకున్న ఏవరికైనా ఒళ్లంత మండిపోతుంది. పెట్టని తల్లి బువ్వ పెట్టకనేపాయే.. పెట్టేటోళ్లను అడ్డుకోవడం పట్ల హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక్కసారిగా నిరసనలు భగ్గుమన్నాయి. వివరాల్లోకి వెళ్తే గురువారం హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీల శ్రేణులు ఎవరి ప్రచారాలు వారు కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల్లో ఎన్నికల జరుగనున్న దృష్ట్యా ఈ సారి రైతులకు ప్రభుత్వం అందించనున్న రైతుబంధు, దళితబంధు బకాయిలను నిలిపివేయాలంటూ రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీలో ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదులు చేసినట్లు ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలలో వార్తలు గుప్పుమనడంతో.. ఎన్నికల ప్రచారాలు పక్కనపెట్టి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరిపై పెద్ద రాద్ధంతమే సృష్టించారు. నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్దం చేసారు. ప్రతియేట తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడుల కోసం వానాకాలం.. యాసంగికి రెండు మార్లు రైతుబంధు పథకాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాలలో జమ చేస్తూ ఉంటుంది. ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి వర్షాల వల్ల వరి, సన్నరకం పంటలు చీడ పురుగులు సోకి అంతంత మాత్రంగానే రైతాంగానికి పంట చేతికి వస్తున్నది. దీన్ని అదునుగా తీసుకున్న దళారులు రైతులు తెస్తున్న పచ్చి వరి ధాన్యాన్ని అగ్గువ సగ్గువ దండుకుంటున్నారు. ప్రతియేటా ఆక్టోబర్ మూడోవవారం లేదా నవంబర్ మొదటి వారంలో రైతుబంధు డబ్బులు రైతులకు అందుతేనే యాసంగి వరినాట్లకు రైతాంగానికి అంతో..ఇంతో.. అసరాగా ఉంటుంది. రైతుబంధు.. దళితబంధును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి పార్టీ శ్రేణులకు రేవంత్ దిష్టిబొమ్మ దగ్దానికి పిలుపునిచ్చారు. దీనితో జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాల పరిధిలో బిఆర్ఎస్ శ్రేణులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్దం చేసారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ఎన్నికల కోసం ఆన్ గోయింగ్ పథకాన్ని ఆపాలంటూ ఏఐసిసి ఇంచార్జ్ మానిక్‌రావు ఠాక్రే ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు అధికారం మీద వ్యామోహం తప్ప రైతుల మీద, రైతు కూలీల మీద ధ్యాస లేదన్నారు. రైతుల సంక్షేమాన్ని అడ్డుకోవడం పట్ల కాం గ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలలో ఏవరికి లాభం.. ఏవరికి నష్టం పునరాలోచన చేయాలని కౌశిక్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం తక్షణమే ఇచ్చిన ఫిర్యాదును వాపస్ తీసుకోవాలని లేనిపక్షంలో గ్రామాగ్రామాన రైతాంగం, దళితులు మీకు తగిన బుద్ది చెబుతారని కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నేతలు తక్కల్లపల్లి సత్యనారాయణరావు, కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, ఇంద్రాసేనారెడ్డి, లక్ష్మణ్‌రావు, నాయినేని తిరుపతిరావు, మాజీ జెడ్పిటిసి నవీన్‌లతో పాటు వందలాది మంది నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిరిసిల్ల పరిధిలోని తంగళ్ళపల్లి మండలంలోని అన్ని అంగన్‌వాడీ టీచర్‌లకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక విద్య, కార్యక్రమాలపై జిల్లా సంక్షేమాధికారి పి.లక్ష్మి రాజం గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో లబ్దిదారులందరికీ సరైన పరిమాణంలో, నాణ్యతతో కూడిన భోజనం స్పాట్ ఫీడింగ్ ఇచ్చేలా చూడాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు రోజూ వారి పదజాలం, ఉచ్చారణలో, ప్రీ స్కూల్ కరిక్యులంలోని సంభాషణ అంశాలు, ఆంగ్ల భాష, మంచి అలవాట్లు బోధించడంలో అంగన్‌వాడీ టీచర్లు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఆనంధి, సూపర్ వైజర్ సుష్మిత, జిల్లా పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ బాల కిషన్, జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ పరమేశ్వర్ తదితరులున్నారు.




# అవినీతి కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపిస్తాం : బిజెపి



ఇల్లందు,అర్బన్ అక్టోబర్26, ప్రభాతవార్త: లక్షల కోట్ల రూపాయలను దోచుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను,ఆయన కుటుంబ సభ్యులైన కేటీఆర్,హరీష్‌రావు,కవితలను జైల్‌కు పంపించటంకాయమని మాజీ మంత్రి,ఇల్లందు అభ్యర్థి రవీంద్రనాయక్ అన్నారు.గురువారం వారి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ,రాష్ట్రంలోని అన్ని వర్గాలకు,సంస్థలకు చెందిన భూములను దోచుకున్న ఘనుడు కేసీఆర్ అన్నారు.ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్ల రూపాయాలు దోచుకున్నడన్నారు.నాసిరకం కట్టడంలో ప్రాజెక్టులు కూలిపోయో ప్రమాదంలోకి వచ్చిందన్నారు.నీళ్ళు,నిధులు,నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణానుకేసీఆర్ తన సొంత అస్తిగా భామించి తన కుటుంబ సభ్యులకు మాత్రం అన్ని సమకుర్చుకుంటున్నడన్నారు.ఁరైతుబంధు,బీసీ బంధు,దళిత బంధు మైనార్టీబంధుల పేరిట ప్రజలను తప్పుదోవ పట్టిస్తు మోసం చేస్తున్నడన్నారు.సీఎం నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు అందినంత దోచుకుంటున్నరని ఆరోపించారు.ఇలాంటి అవినీతి పాలన అంతం కావాలంటే బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నరు.ఒక్కచాన్స్ బిజెపికి ఇవ్వలని ప్రజలను కోరారు.ఈ సమావేశంలో జిల్లాబిజెపి ఉపాధ్యాక్షుడు నాళ్ళ సోమసుందర్,ఇల్లందు బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ బలగాని గోపీకృష్ణలు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో 54వ రక్షణ వారోత్సవాలు



ఇల్లందు,అర్బన్,అక్టోబర్26, ప్రభాతవార్త: ఇల్లందు సింగరేణి ఏరియాలో 54వ రక్షణ వారోత్సవాలను స్థానిక అధికారులు నిర్వహించారు. ఈ సంధర్భంగ గురువారం జేకేకాలనీ,ఎంవీటీసీ ప్రాంతాల్లోరక్షణ వారోత్సవాలకు సంబంధించిన కార్యాక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగ కార్మికులకు రక్షణకు సంబంధించిన సూత్రాలను బోధించారు.ప్రధానంగపని సమయంలో తప్పని సరిగా రక్షణ పరికరాలను ధరించాలన్నరు.కార్యాక్రమానికి ముందు కార్మికుల చేత రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యామకంలో మల్లారపు మల్లయ్య,ఎంవీఎస్ఎస్ ప్రసాద్,అడిషన్ మేనేజర్ రజాక్



హుసేన్,డివైజిఎం,ఎంవీటీసీ మేనేజనర్ మహేష్,శ్యాంసన్, బొల్లం వెంకటేశ్వర్లు,మేనేజర్ పూర్ణచందర్,సేఫ్టీ అధికారి శివప్రసాద్,ప్రాజెక్టు ఇంజనీర్ ఎం.చిన్నయ్య,సీనియర్ పర్సనల్ అధికారి సుధకార్,అధికారులు పాల్గొన్నారు

### ప్రజల కోసం ఆలోచించే ముఖ్యమంత్రి కెసిఆర్

# మెచ్చాను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

### ఎంపి నామా నాగేశ్వరరావు





*దమ్మపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త:* నిరతరం ప్రజల కోసం ఆలోచించే ముఖ్యమంత్రి కెసిఆర్ అని, మరలా ఆయన ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం దమ్మపేట సమీప మల్లారంలో జరిగిన బిఆర్ఎస్ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వదించి బిఫామ్ ఇచ్చిన మన మెచ్చా నాగేశ్వరరావును అధిక మెజార్టీతో మనం గెలిపించుకోవాలని అన్నారు. గతంలో ఎమ్మెల్యే ఎన్నికల అనంతరం ఎంపి ఎన్నికలు జరిగాయని నాకు అశ్వారావుపేట నియోజకవర్గం నుండి అత్యధిక మోజర్టీ కల్పించి నన్ను గెల్పించడం జరిగిందన్నారు. తాము ఈ నియోజకవర్గానికి రుణపడి ఉంటామని మెచ్చా నాగేశ్వరరావు, తాను జోడెద్దుల వలే తోడుంటామని అన్నారు. మన అజెండా ఒక్కటే అని కారు గుర్తుకు ఓటేయ్యాలి మన మెచ్చా నాగేశ్వరావును గెలిపించుకోవాలని అన్నారు. గత 10 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని ఇది నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కనిపిస్తుందని అన్నారు. కనీ విని ఎరుగని రీతిలో రాష్ట్రంతో పాటు అశ్వారావుపేట నియోజకవర్గంలో కూడా అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రతీ గ్రామంలో అభివృద్ధి జరగడంతో పాటు ప్రతీ ఇంటికి ఏదో ఒక రూపంలో బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రైతుబంధు అనే పథకం భారత దేశ చరిత్రలో ఏ నాయకుడు కూడా ఆలోచించలేదని అటువంటి పథకం ప్రవేశపెట్టి మన కెసిఆర్ అమలు చేశారని అన్నారు. రైతుల ఖాతాల్లో రూ.73వేల కోట్లు జమ చేయడం జరిగిందని అన్నారు. తాను రైతు బిడ్డనేనని గతంలో వ్యవసాయం కోసం రైతు అనేక ఇబ్బందులు పడగా నేడు ఆ పరిస్థితి మన రాష్ట్రంలో లేదని అన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం కెసిఆర్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. నేడు మన రాష్ట్రంలో అమలౌతున్న పథకాలు, అభివృద్ధి ఎంతో జరిగిందని భవిష్యత్‌లో మరింతగా మన నాయకుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. రైతుభీమా, దళితబంధు, ఉచిత విద్యుత్, రుణమాఫీ, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు, రైతుబంధు, కెసిఆర్‌కిట్, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, పోడు భూములకు పట్టాలు ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో అమలౌతున్నాయని వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. కాంగ్రెస్ చేస్తున్న కల్లబొల్లి మాటలను నమ్మి మోస పోవద్దని అన్నారు.

అదే విధంగా అశ్వారావుపేట నియోజవకర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో అన్ని రంగాల్లో మనం ముందుకు దూసుకుపోతున్నామని అన్నారు. రైతుకు, ప్రజలకు అన్ని వర్గాల వారికి రాజకీయ పార్టీలకు అతీతంగా నేడు పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో ఎవరూ చేయని సాహసం ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తూ ప్రజలకు పథకాలు అందిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాల వారివి కేవలం మాటలేనని కాని కెసిఆర్ చెప్పినవి చేసి చూపించారని తెలిపారు. నిరంతరం ప్రజల కోసం ఆలోచించే ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. నియోజవర్గంలో ఇటీవల కోట్లాది రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. తాను పోడు పట్టాలపై ముఖ్యమంత్రి దృష్టికి నాలుగు, ఐదు సార్లు తీసుకువెళ్ళడం జరిగిందని ఇదే క్రమంలో పేద గిరిజన రైతుల కోసం ఆలోచించిన కెసిఆర్ పోడు పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, సూర్యనారాయణ, బాబు, పుల్లయ్య, వెంకటేశ్వరరావు, వాసు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలను కల్పించండి



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 26, ప్రభాతవార్త* త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎ ంపిడిఓ అన్నపూర్ణ సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోనిరైతువేదికలో ఎంపిపి సున్నం లలిత ఆద్వర్యంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలువురు అధికారులుప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై సిబ్బందికిపలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామారావు, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లుపాల్గొన్నారు.

## సూర్యాపేట బిజెపి బహిరంగసభను జయప్రదం చేయండి

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త* సూర్యాపేటలో నేడు నిర్వహించే బిజెపి బహిరంగసభను జయప్రదం చేయాలని హుజూర్‌నగర్ బిజెపి నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి కోరారు. గురువారం నేరేడుచర్లలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సూర్యాపేటలో నిర్వహించే సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాపాల్గొంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అభివృద్ధి పేరిట విధ ్వంసం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని చెపుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు చేసిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గవ్యాప్తంగా 100 బస్సుల్లో ఛలో సూర్యా పేట బిజెపి సభకు ప్రజలను తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేసి రాబోయే ఎన్నికల్లో హుజూర్‌నగర్‌లో బిజెపి జెండా ఎగరవే యడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు వెంకటరాంరెడ్డి, రమణారెడ్డి, నేరేడుచర్ల మండల బిజెపి అధ్యక్షులు విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, ప్రదాన కార్యదర్శి నాగిరెడ్డి, పాలకీడు మండల అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు వీరబాబు పాల్గొన్నారు.

# చింతబండలో సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త* నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో గల చింతబండ ప్రాధమిక పాఠశాలలో విదా ్యర్ధులకు అల్పాహారం అందించేందుకు సిఎం బ్రేక్‌ఫాస్ట్ గురువారం కాంప్లెక్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బట్టు మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బట్టు మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత ్వం పేద విదా ్యర్థులకు ఉదయం పూట అందిస్తున్న అల్పాహార పథకం ఎంతో గొప్పదన్నారు. పాఠశాలలో ఉదయం వేళ అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం రాగిజావలు ఆరోగ్యానికి ఎంతో బలవర్ధకమైన ఆహారమన్నారు. ఈ పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్య నేర్చుకోవడానికి ఎక్కువ మంది పేద విద్యార్థులు ముందుకొస్తారని అన్నారు. అంతేగాకుండా పాఠశాలలో హాజరు శాతం పెరిగి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు ప్రసాద్, జ్యోత్న, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




## హక్కుల సాధనకై యువత నిరంతరం పోరాడాలి



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:* విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై యువత నిరంతరం పోరాడాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా పేర్కొన్నారు. గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈనెల 29,30 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర 2వ మహా సభలకు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధనకై ఎవైఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని అనా్రను. పాలకులు అవలంభిస్తున్న వ్యతిరేక విదానాలపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను, యువజనులను మోసం చేసిందని, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ క్రమంలో జరిగే మహాసభలకు భారీగా తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పగడాల అఖిల్, సయ్యద్ రఫీ, ఎండి మున్నా, ప్రేమ్ కుమార్, షేక్ బాబు, తాసిన్ పాల్గొన్నారు

## ఎఐవైఎఫ్ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



*దమ్మపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త:* ఈనెల 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను గురువారం ఆవిష్కరించారు. దమ్మపేట సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి నాగుల్ మీరా మాట్లాడుతూ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మోస పూరిత హామీలతో గద్దె నెక్కిన కెసిఆర్‌ను గద్దె దింపాలని పిలుపు నిచ్చారు. ఎఐవైఎఫ్ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తుందని అన్నారు. మరోమారు కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను, యువతను మోసం చేసేందుకు యత్నిస్తుందని వీటిని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, దొంగ లక్ష్మీనారాయణ, రాపోలు శివన్నారాయణ, మచ్చల సాయి, మణికంఠ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శోభాయాత్ర



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 26, ప్రభాతవార్త* దసరా శరన్నవ రాత్రులలో పూజలం దుకున్న అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ శోభా యాత్రను గురు వారం ఘనంగా నిర్వ హించారు. ఆర్య వైశ్యుల ఆద్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ వాసవీ విఘ్నేశ్వర కళ్యాణ మండపంలోఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారిని గ్రామ పురవీధులలో కోలాట నృత్యాల నడుమ బతుకమ్మలు తోడురాగా ఊరేగించి నిమజ్జనం చేశారు.

# రైతులు పాలిట శుత్రువుగా మారిన కాంగ్రెస్

## గొర్రెలు పంపిణీ వద్దంటున్న కాంగ్రెస్





వైరా రూరల్, అక్టోబర్26,(ప్రభాతవార్త:

వైరాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతుబంధు, దళితబంధు, గొర్రెల పంపిణీ కార్యక్రమాలతో పాటు పలు సంక్షేమ పథకాలు నిలిపివేయాలంటూ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ వైరా రింగు రోడ్డు సెంటర్ నందు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్లేకార్డులతో నిరసన తెలిపి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు మాటానడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులు సంతోషంగా ఉండాలని, వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేయాలని, దళితులు ఆర్ధికంగా ఎదగాలని, యాదవులు ఆర్ధికంగా బలపడాలని, రైతుబంధు, దళితబంధు, గొర్రెల పంపిణీ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు ప్రతి సంవత్సరం అమలవుతూ వస్తూనే ఉన్నాయని, ఇప్పుడు ఆ పథకాలను ఆపాలంటూ కాంగ్రెస్ అధికారులు ఫిర్యాదు చేయడం అభివృద్ధిని అడ్డుకోవడం కాదని ప్రశ్నించారు. దళితులు ఆర్ధికంగా బలపడటం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని, కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమాన్ని చూసి తట్టుకోలేకపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ యాదవుల ఎదుగుదలను చూసి చూడలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధితో పథకాలు ఆపాలని అనడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ తీరుపై ఆగ్రహం తెలుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకఉంటే రైతుల సంక్షేమం ఆగిపోతుందని, దళితబందువుని రద్దు చేస్తారని, గొర్రెల పంపిణీని రద్దు చేస్తారని, ఉచిత కరెంటు తీసివేస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ ప్రజలకు కష్టాలే వచ్చి ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే కర్ణాటకలో రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని తెలంగాణలో వచ్చి ప్రచారం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతుల్లో ఏమి చేయలేదని ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న విధానమే మళ్లీ కాంగ్రెస్ విధానం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా చూసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ అని తెలిపారు. మరోసారి కాంగ్రెస్ నాయకులు రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ రైతు వనయతిరేక విధానాలు అవలంభిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీత ప్రసాద్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మాదినేని ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, డాక్టర్ భూమాత కృష్ణమూరినత, ఏదునూరు శ్రీనివాసరావు, కామినేని శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి దేవరాజు, ఆదూరి ప్రేమ్‌కుమార్, వల్లెపు రాము, నూకల ప్రసాద్, తన్నీరు నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు, మూల దుర్గా, నూకల వాసు, అయినాల కనకరత్నం, నారపోగు నాగరాజు, బండారు వాసు, ఏలూరు నర్సింహారావు, నందిగామ మనోహర్, వేల్పుల నారాయణ, మదుపల్లి కృష్ణ, నల్లగొండ నాని, పూర్ణకంటి రామలక్ష్మణులు, పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ, వజినేపల్లి చక్రవరినత, వేముల రవి, మంచికంటి అప్పారావు, బత్తుల ఫణి, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, ముఖేస్, యంగ్రాతి గోపాలరావు, మాదినేని లక్ష్మణ్, మణిదీప్, గోరంట్ల చందు, విలాసాగరం నరేష్, ముదిగొండ పుల్లయ్య, శివ, వల్లెపు పెద్ద రాము, అనుములు




## రంగయ్యకు నివాళి అర్పించిన ఎంపి నామ



వైరా రూరల్,అక్టోబర్26,(ప్రభాతవార్త:

వైరా మండలం తాటిపూడి గ్రామంలో బండి రంగయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు తాటిపూడి వచ్చి రంగయ్య భౌతికఖాయం వదనద నివాళి అర్పించారు. అనంతరం రంగయ్య కుటుంబ సభ్యులను నామ నాగేశ్వరరావు పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో యాతకుల భాస్కర్‌రావు, సర్పంచ్ బట్టా పెద్ద భద్రయ్య, ఉప సర్పంచ్ సత్యానందం, ఏదునూరి శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు, బండి గోపాలక్రిష్ణ, వేల్పుల నారాయణ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన



కొణిజర్ల,అక్టోబర్26,(ప్రభాతవార్త:

తెలంగాణ ఎన్నికల నిబంధనల నేపద్యంలో వివిధ ప్రభుత్వ పథకాలు నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఎన్నికల కమీషన్‌కు ఫిరానయదు చేసిన నేపద్యంలో కొణిజర్ల మండలం పార్టీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నినాదాలు చేసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మన దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు బాధాకరం అని, ప్రభుత్వ పథకాలు కూడా పేదలకు అందకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం లాంటి చర్యలు సరికాదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే తమ ఓటు ద్వారా సమాధానం చెబుతారని తెలిపారు. నిరసన తెలిపిన వారిలో మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, ఎంపిటిసి బొర్రా ప్రసాద్, పాముల వెంకటేశ్వర్లు, కిలారు కిరణ్, బోడపోతుల బాబు, మీటునాయక్, నాగసైదులు, బాబు, దేవేందర్, వెంకటరత్నం, సుధాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన భట్టు

కామేపల్లి,అక్టోబర్ 26, (ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12గిరిజన నియోజకవర్గాల్లో పర్యటించి బీజేపీ పార్టీ తరుపున అభ్యర్ధులందర్నీ గెలిపంచే విధంగా కృషి చేయాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంతి జి కిషన్‌రెడ్డి, బీజేపీ సినియర్ నాయకులు మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్‌ను కోరారు. ఇల్లందు నియోకవర్గంలో భారతీయ జనతా పార్టీ టికెట్ ఆశించిన కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన భట్టు నాగేశ్వరరావు కిషన్‌రెడ్డికి గురువారం ఇల్లందు రాజకీయాలను వివరించారు. ఈ సందర్బంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.... ఈ విషయమై మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలవత్ సారథ్యంలో గిరిజన నియోకవర్గాలన్నీ తిరిగి కష్టపడి అభ్యర్ధులను గెలిపించుకోవాలని, తద్వారా పార్టీలో సుముచితమైన స్ధానం ఉంటుందని భట్టు నాగేశ్వరరావుకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు భట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై కాంగ్రెస్ పార్టీది సవితి ప్రేమ



కారేపల్లి, అక్టోబర్ 26, (ప్రభాతవార్త :

రైతుల ప్రయోజనాలే ప్రభుత్వం లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలంగాన రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే టీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యపడుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కారేపల్లి పార్టీ ఎన్నికల కార్యాలయంలో మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మె ప్రసక్తేలేదని, 60ఏళ్ళ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలకి జరిగింది శూన్యమన్నారు. తెలంగాణ మేనిఫెస్టోను తెలంగాణ ప్రజలు స్వాగతం పలకడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ని ముచ్చటగా 3సారి సీఎం, వైరా నియోకవర్గ అభ్యర్ధి బానోత్ మధన్‌లాల్ ఎమ్మెల్యే అవ్వడం ఖాయమన్నారు. ప్రజా ఉద్యమాల్లో మమేకమై ప్రజా ఇబ్బందులను తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ వైపు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెలుతున్నారన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తూ కారేపల్లి బస్‌స్టాండ్ సెంటర్‌లో దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, కారేపల్లి సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు డొంకెన రవీందర్, జువ్వాజి శ్రీనివాసరావు, దరవత్ బద్దులాల్, అదేర్ల రాములు, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సర్పంచ్, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, వివిషధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు నెరవేర్చేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే

కారేపల్లి, అక్టోబర్ 26, (ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను తెలుసుకుని నెరవేర్చేది ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు బాజుమల్లాయి గూడెం పంచాయితీలో గురువారం పార్టీ నియోజకవర్గ అభ్యర్ధి బానోత్ మదన్ లాల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు మండల పార్టీ అధ్యక్షుడు పెదపోయిన ఉమాశంకర్ మాట్లాడుతూ 9 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు రైతేల ప్రయోజనాల కోసం రైతుబంధు రైతు బీమా వంటి పథకాలను అమలు చేయడమే కాకుండా ఆసరా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలతో వందలాది కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఎన్నికల వాగ్దానాలు కాకుండా ప్రజా ప్రయోజనాలను ఆశించి రైతుబంధు దళిత బంధు లాంటి పథకాలను అమలు చేయడమే నిదర్శనమన్నారు ప్రజాసేవే పరమావధిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ బాధ్యతలు చేపడతారని అన్నారు ఈ కార్యక్రమంలో సింగరేణి మండలం ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ మాలోత్ కిషోర్, నాయకులు సయిందు, బాణోత్ ప్రసాద్, స్ధానిక బూత్ కమిటీ సభ్యులు సుధాకర్, పాల్గొన్నారు.

## వృత్తి విద్య విద్యార్ధులకు శిక్షణ

కారేపల్లి,అక్టోబర్ 26, (ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కారేపల్లిలో గల మోడల్ స్కూల్ విద్యార్ధులకు వృతి విద్యా శిక్షణలో భాగంగా దసరా సెలవుల్లో 18 రోజుల పాట (ఇం గంటలు) ఇంటర్న్ షిప్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ గుదువారం తెలపారు. ఆద్య పాఠశాలలో 9వ తరగతి నుండి ఇంటర్ వరకు రెగ్యులర్ కోర్సుల తో పాటు వృత్తి విద్యా కోర్సులను అందిస్తున్నారు. వృత్తి విద్యలు మీడియా అండ్ ఎంటర్ టైన్మెంట్ శిక్షణలో భాగంగా. వి. సైదిరెడ్డి నేతృత్వంలో అవగాహన కల్పించారు అదేవిధంగా డిజిటల్ అగ్రికల్చర్ శిక్షణలో భాగంగా డి. శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో 10 రోజుల పాటు శిక్షణ నిర్వహించగా 11 మంది విద్యార్ధులు పాల్గొన్నారు విద్యార్ధులు వృత్తి విద్యా శిక్షణను వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ అత్తర్ విద్యార్ధులను కోరారు ఈ కార్యక్రమానికి వృత్తి విద్యా కోర్సు ఉపాధ్యాయులు ఎమ్. సుధాకర్ వెన్నెల వృత్తి విద్యా కోఆర్డినేటర్ ఈ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు శిక్షణ పొందిన విద్యార్ధులు పలువురు మాట్లాడుతూ పాఠశాలలు మేము చదువుకుంటున్న కృత్యా విద్యా కోర్చుని బయిటకు వెళ్ళి రంగంటల పాటు శిక్షణ పొందడం చాలా సంతషంగా ఉందన్నారు, వృత్తి విద్యా గురించి వినడమే కాకుండా నిజ జీవితంలో ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనం చేకూరుతుందని విద్యారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు.

# జేవీఆర్ ఓసీలో రక్షణ పక్షోత్సవాలు



సత్తుపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని జేవీఆర్ ఓసి నందు 54వ వార్షిక రక్షణ పక్షోత్స వాలు జేవీఆర్ ఓసి పీఓ వెంకటాచారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ యం. సాలెం రాజు హాజరయ్యారు. ప్రతి ఒక్కరు డ్యూటీ విషయంలో అన్ని విధాల రక్షణ చర్యలు పాటించినట్లయితే, అన్ని విధాల కుటుంబంతో ఆనందంగా జీవించవచ్చని ఉద్యోగులకు, కార్మికులకు జీఎం ఈ సందర్భంగా సూచించారు.ఇంటి నుండి డ్యూటీకి బయల్దేరిన దగ్గర్నుండి తిరిగి ఇంటికి చేరుకునే వరకు బయట రోడ్డు మీద గాని, వారు విధులు నిర్వర్తించే పని స్థలంలో గాని రక్షణ పద్ధతులు పాటించినట్లయితే క్షేమంగా ఉంటారని సూచించారు. రాత్రి వేళల్లో పనిచేసే ఉద్యోగులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న రక్షణ చర్యలపై రక్షణ డీన్ కన్వీనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వృత్తి పరీక్షల్లో నైపుణ్యం కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం సాలెం రాజుతో పాటు పీఎం వెంకటాచారి, జనరల్ మేనేజర్ ఎం. సురేష్, కార్పోరేట్ రక్షణ తనిఖీ డీన్ కన్వీనర్ కుమారస్వామి, జనరల్ మేనేజర్ రీజియన్ సేఫ్టీ జివి. కోటిరెడ్డి, ఏరియా రక్షణ తనిఖీ బృందం సభ్యులు శ్యాంసుందర్ సునీల్‌కుమార్, బి. దేశాయ్, లింకన్ రాకేష్, ఉదయభాను, మునేశ్వరరావు, ఏరియా రక్షణ అధికారి నరసింహారావు, శాలరీ మేనేజర్ లక్ష్మణమూర్తి, దుర్గా ప్రసాదరావు, రామదాసు, దేవదాసు, సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా బతుకమ్మ నిమజ్జనాలు



తల్లాడ, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని పినపాక, అన్నారుగూడెం, రామానుజవరం గ్రామాల్లో బతుకమ్మ వేడుకల నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. అన్నారుగూడెంలో కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, పినపాకలో డాక్టర్ మట్టా రాగమయి, రామానుజవరంలో సర్పంచ్ శీలం



కోటారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు శీలం శివపార్వతి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమాల్లో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, పులి వెంకట నర్స య్యు, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.



# వాహనాల తనిఖీల్లో రూ.10,17,000/- నగదు

**- 190.25 లీటర్ల లిక్కర్ సీజ్ - జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.గడిచిన 24 గంటల్లో జిల్లా పరిధిలో వాహనాల తనిఖీల్లో మొత్తం. రూ.10,17,000/- నగదు,190.25 లీటర్ల లిక్కర్ సీజ్ చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.72 బ్యాటరీ స్టవ్స్ సుమారుగా అంచనా విలువ 1,44,000/- పట్టుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు,మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకోని వెళ్త న్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన,ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# ఆపద సమయంలో ఒకసారి రక్తదాత ఎల్లప్పుడు ప్రాణదాత

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** ఆపద సమయంలో ఒకసారి రక్తదానం చేయడంతో మరోకరి ప్రాణం నిలిపిన వారు అవుతరని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు.గురువారం జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో మెగ రక్తదాన శిబిరం ఎస్పి అఖిల్ మహాజన్ ఏర్పాటు చేశారు. విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణ త్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికి మరువదని వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్స రం పోలీస్ ప్లాగ్ డే నిర్వహిస్తు న్నామని తెలిపారు.ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడుతూ సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో బలమైన అమర పోలీసులు వీరులను స్మరించు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విధి నిర్వహణలో రక్షకు లు ,ప్రకృతి విలయతాండవం చేస్తే అభయమిచ్చి కాపాడే అప్తులు నిద్రించే సమాజానికి నిద్రపోని కాపలాగాపోలీలసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.






## కల్లూరులో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం

***- 100 శాతం దళిత బంధు అమలుచేస్తాం***

***- ఎమ్మెల్యే సండ్ర***

కల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త



సత్తుపల్లి నియోజకవర్గంలో దళితులకు వంద శాతం దళిత బంధు పథకాన్ని వర్తింపజేస్తామని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారంలో హామి ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని పడమట లోకారం, తూర్పు లోకారం, పుల్లయ్య బంజర్, హనుమతండా, కిష్టయ్య బంజర్, పాయ్‌పూర్, ఓబులరావు బంజర్, యజ్ఞ నారాయణపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే సండ్రకి మహిళలు,



అక్కడి ప్రజలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో సండ్ర మాట్లాడుతూ పది సంవత్స రాలుగా నియోజకవర్గంలో నిర్వహించిన అభివృద్ధి పనులను, కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గుర్తుచేశారు. ప్రజలు అభివృద్ధిని గుర్తించి, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ, మీలో ఉంటూ, మీ సమస్యలను తీర్చుతూ సేవలందిస్తున్న నన్ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు కల్లూరు, కొర్లగూడెం సొసైటి అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, కీసర వెంకటేశ్వరరెడ్డి, పెద్దబోయిన మల్లేశ్వరరావు, సర్పంచ్ కృష్ణవేణి, నారాయణరావు, గంగవరపు రాంబాబు, సర్పంచ్ కె. శ్రీనివాసరావు, అబ్బూరు శ్రీనివాసరావు, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, పాలకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30న ఎన్నికల సిబ్బందికి శిక్షణ: ఆర్వో




సత్తుపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

వచ్చే నెల 30న జరగ నున్న అసెంబ్లి ఎన్నికల దృష్ట్యా ఈ నెల 30వ తేదీ నుండి మూడు రోజుల పాటు సత్తుపల్లి తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి గురువారం ప్రభాతవార్తకు తెలిపారు. నియోజకవర్గంలో వచ్చే నెల 30న జరగనున్న ఎన్నికల్లో విధులు నిర్వహించే 626 పీఓలు, ఏపిఓలకు 30, 31, 1వ తేదీ వరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి వారికి తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ ఉదయం గం. 9.00ల నుండి శిక్షణా తరగతులు ప్రారంభం అవుతున్న ఈ తరగతులకు డ్యూటీలకు ఏర్పాటు చేసినటువంటి ఆయా శాఖల అధికారులంతా 30వ తేదీ తరగతులు తప్పకుండా హాజరు కావాలని ఆర్వో తెలిపారు. ఆయన వెంట అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యోగేశ్వరరావు ఉన్నారు.

# చెరువుమాధారంలో 25 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

*నేలకొండపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:* చెరువుమాధారం గ్రామం నందు గురువారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పాలేరు శాసనసభ్యుడు, బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి కుమార్తె కందాళ దీపిక సమక్షంలో 25 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి కందాళ దీపిక గులాబి కండువాలను కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి



ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, చెరువుమాధారం ఎంపిటిసి మెంబర్ కనమర్లపూడి పుష్పలత, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కనమర్లపూడి రాము, నందిగామ కవితారాణి, ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయాన్ని సునిశితంగా పరిశీలించాలి

**- తేదీ వారీగా ఎన్నికల వ్యయాన్ని రికార్డు చేయాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.బి.గోపి**





**కరీంనగర్, ప్రభాతవార్త :** ఎన్నికల నిర్వహణలో సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులది కీలక పాత్ర అని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.బి.గోపి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. రానున్న శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఎన్నికల వ్యయాన్ని సునిశితంగా పరిశీలించి వాటిని ఎన్నికల సంఘానికి ఖచ్చితంగా సమర్పించే విధంగా చూడాలని సూచించారు. ఎన్నికల సంఘం నియమించే వ్యయ పరిశీలకులు జిల్లాకు రాను ముందే వారికి అవసరమైన వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు సమగ్రంగా తయారు చేసి నివేదిక రూపంలో పొందరువరచాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల వ్యయానికి సంబంధించి ఎన్నికల సంఘం విడుదల చేసిన నియమ నిబంధనలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి పవన్‌కుమార్, జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, డీటీవో నాగరాజు, సీపీవో కొమురయ్య, సహకార డిప్యూటీ రిజిస్ట్రార్ సీహెచ్ మనోజ్‌కుమార్, డీఆర్డీఏ అదనపు పీడీ వెంకటేశ్వర్లు, లోకల్ ఫండ్ ఆడిట్ అధికారులు, సహకార శాఖ ఆడిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి,ఇంటింటా కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని 3వ వార్డులో గురువారం పట్టభద్రులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ జెండాలు పట్టుకొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీల కరపత్రాలను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రచారానికి యువ ఓటర్లు,మహిళ ఓటర్ల నుండి సానుకూల స్పందన లభించింది.తమ ఓటు కాంగ్రెస్‌కే అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పలువురు హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాల సంక్షేమం అభివృద్ధి సాధ్యమన్నారు.కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు నవవధువుకు తులం బంగారం కానుకగా ఇస్తామన్నారు.వయస్సుతో నిమిత్తం లేకుండా వివాహమైన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 2500 ఇస్తామన్నారు.ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సిలిండర్ 500కే అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ఆరోగ్య ఆర్టీ పథకాలతో పాటు ప్రజల సంక్షేమానికి అవసరమైన మరిన్ని



పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.వృద్ధులు, ఒంటరి మహిళలు,వితంతువులు ఆసరా పెన్షన్ కింద రూ.4000 ఇస్తామన్నారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా 2014 తర్వాత పిఎఫ్ ఉన్న బిడి కార్మికులందరికీ రూ.4000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు.రాజు ఆరోగ్యశ్రీ భీమా కింద పది లక్షల వరకు ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు.రైతులకు వరిధాన్యం మద్దతు ధరతో అదనంగా ప్రతి క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తామన్నారు.ఇల్లులేని నిరుపేదలందరికీ అర్హత ప్రాతిపదికన రాజకీయాలకతీతంగా ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు కేటాయిస్తామన్నారు.

# బాధిత కుటుంబానికి హెల్పింగ్‌నేచర్ గ్రూపు 61వేల ఆర్థిక సాయం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** అత్యంత చిన్న వయస్సులో అర్ధాంతరంగా చనిపోయిన మిత్రుడు సంగెం బాలు కుటుంబానికి తోచినంతలో సాయం చేయాలని తలచి చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ హెల్పింగ్ నేచర్ గ్రూపుకు చెందిన 20మంది సభ్యులు 61వేల రూపాయలను కలెక్ట్ చేసి అట్టి ఆత్మీయ ఆర్థిక సాయాన్ని మృతుడి ఇద్దరు కూతుర్ల పేరు మీద పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసి పత్రాలను గురువారం రోజున కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. అంతే కాదు చనిపోయిన రోజు కూడా అంత్యక్రియలు, దహనసంస్కారాల ఖర్చుల నిమిత్తం 25వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పంకెర్ల రాజు, బి అనిల్, వజ్జ సుధాకరరెడ్డి, గద్ద శ్రీనివాస్, దుడ్డెల రాజేందర్, సంతోష్, పెంద్యాల రాజేందర్, తమ్మిశెట్టి సురేష్,పాల్గొన్నారు.






## నేడు మండలంలో ఎమ్మెల్యే హరిప్రియ ఎన్నికల ప్రచారం

*కామేపల్లి,అక్టోబర్ 26, ప్రభాతవార్త :* కామేపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ శుక్రవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ గండమాల చందర్ రావు గురువారం తెలిపారు. మద్దులపల్లి నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, పి ఏ సి ఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

*కొండమల్లేపల్లి 26 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముడావత్ మంగ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వైస్ ఎంపిపి కస్పార్థ వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలే వారిని ఓడిస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అబ్బనబోయిన యాదయ్య, శ్రీను, సేవ నాయక్, శివ, నాగేంద్ర, పంగ శివ,శంకర్, పెద్దిరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

*చిట్యాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త:* రైతు బంధు పథకం కింద డబ్బులు ఇవ్వడం ఆపాలని ఎన్నికల కమీషన్‌కు కాంగ్రెస్ పార్టీ పిర్యాదు చేయడంపై పార్టీ దిష్టిబొమ్మను గురువారం బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయంగా రైతుబంధు, రుణమాఫీ, రైతు అకాల మరణం చెందితే రైతు భీమాతో రైతు కుటుంబానికి భరోసా కల్పించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని అన్నారు. ఐటి మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశానుసారం పట్టణంలోని స్థానిక కనకదుర్గమ్మ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, కొలను వెంకటేశం, మర్రెల రాంరెడ్డినడ, కొలను సతీష్, పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, గోదుమ గడ్డ జలందర్‌రెడ్డి, జమానుల శ్రీనివాస్‌రెడ్డి, సిలివేరు శేఖర్, దాసరి నరసింహ, చిత్రగంటి ప్రవీణ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు ఉన్నారు.

## కోమటిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

*తిప్పర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:* రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం నుండి పేదల పెన్నిధి, నల్లగొండ అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ తిప్పర్తి మండలంలోని మామిడాలలో దేవాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని భారీ మెజార్టీ లక్ష్యంగా గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాపలగూడెం,గోదారిగూడెం గ్రామాలలో గడప గడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ హామీలను ప్రజలకు వివరిస్తూ గడప గడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది. తొమ్మిదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో కనీసం పేదవాడికి ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు. ఉద్యోగాల భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలను నాశనం చేశారు. దళితబంధు పథకాన్ని బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చి అర్హులైన పేదలను మోసం చేశారు.

పాలేరులో..

# బాబాయ్... అబ్బాయ్...!

## ప్రచారంలో పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, పొంగులేటి హర్షరెడ్డి

**ఖమ్మం, ప్రభాతవార్త**

పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి ఇప్పటికే ప్రచారం నిర్వహిస్తుండగా ఆయనకు తనయుడు పొంగులేటి హర్షరెడ్డి కూడా తోడయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు ప్రసాద్‌రెడ్డి, తనయుడు హర్షరెడ్డి గడప గడపకు కాంగ్రెస్ పేరిట పాలేరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల్లో నూతనోత్తేజాన్ని నింపుతున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.





పదిహేను రోజులుగా నిర్వహిస్తున్న ప్రసాద్‌రెడ్డి ప్రచారానికి హర్షరెడ్డి తోడవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది. కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం... శీనివాసరెడ్డితోనే పాలేరుకు అభివృద్ధిని ప్రజల్లో బలంగా వారు తీసుకువెళ్తున్నారు.

# ఎన్నికల కమిషన్‌కు మాజీ ఎమ్మెల్యే జలగం లేఖ

**కొత్తగూడెం, అక్టోబర్ 26, ప్రభాత వార్త**



తెలంగాణాలో నేర చరిత్ర కలిగిన ఎమ్మెల్యే అభ్యర్థుల వివరాలను ఈసికి సమర్పించకపోవడంపై కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఈసికి లేఖ రాశారు. సుప్రీం కోర్టు తీర్పు కాపీలను ఈసీకి అందజేశారు. అభ్యర్థులను ప్రకటిం చిన 72 గంటల్లోపు ఈసికి నేర చరిత్ర కలిగిన అభ్యర్థుల వివరాలు వెల్లడించాలని నిబంధన ఉంది. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రకటించిన అభ్యర్థుల జాబితాను జతచేసి ఈసికి అందజేశారు. బీహార్‌లో వివరాలు ప్రకటించని వివిధ రాజకీయ పార్టీలకు సుప్రీం కోర్టు జరిమానాలు విధించిన విషయం జలగం గుర్తు చేశారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్





**ఖమ్మం, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

ఖమ్మం పాలేరు నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఇవిఎం స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలిస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ తో కలిసి గురువారం పరిశీలించారు. శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఇవిఎంల భద్రత, రిషిప్షన్ కేంద్ర ఏర్పాటుకు స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్ లో ఖమ్మం నియోజకవర్గ, ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పాలేరు నియోజకవర్గానికి చెందిన ఇవిఎంలు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసియున్నారు ఇవిఎంల భద్రతకు గదులు, భద్రతకు చేపట్టిన చర్యల గురించి వారు పరిశీలించారు. బ్యారికెటింగ్, సిసి కెమెరాలు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ డోర్ సంతకాలు, సీళ్లను పరిశీలించారు. ఇవిఎం కమీషనింగ్ గదిని పరిశీలించారు. ఇవిఎం ల కమీషనింగ్ పై సూచనలు చేశారు. చుట్టూ తిరిగి పరిశీలించారు. భద్రత విషయమై సూచనలు చేశారు. లైటింగ్ విషయమై అడిగి తెలుసుకున్నారు. సిసి కెమెరాలు స్ట్రాంగ్ రూమ్ చుటూతా ఉండాలని, సీఆర్పీ బలగాలు స్ట్రాంగ్ రూమ్ చుట్టూ కాపలా ఉండాలని అన్నారు. 24 గంటల పటిష్ట నిఘా ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు స్ట్రాంగ్ రూమ్ ను సందర్శిస్తూ ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఎస్డీసి రాజేశ్వరి, ఎసిపిలు గణేష్, బస్వారెడ్డి, సారంగపాణి, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, తహసిల్దార్లు సిహెచ్. స్వామి, రామకృష్ణ అధికారులు తదితరులు ఉన్నారు.



# జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ సూచనల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ల వారీగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. కొత్తగూడెంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్‌లో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టీ.సాయి మనోహార్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు స్థానికులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మెగా రక్తదాన శిబిరంలో సుమారుగా 120 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలు ఆర్పించిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ జిల్లా ఎస్పి సూచనతో చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన రావడం ఆనందంగా ఉందన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పి విజయబాబు, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, సిఐ నాగరాజు, సిఐలు పెద్దన్న కుమార్, కరుణాకర్, రమేష్, మురళీ, ఆర్ఐలు సుధాకర్, రవి, నర్సింహారావు, సబ్ డివిజన్‌లోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిశువు మృతి

## డాక్టర్ల నిర్లక్ష్యంతోనే అంటూ తండ్రి, కుటుంబ సభ్యుల ఆందోళన

**చంద్రుగొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ పరిజన బుధవారం రాత్రి పురిటి నొప్పులతో చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరింది. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఆమెకు నర్సులు వైద్యసేవలు అందించి బుధవారం ఉదయం ఆమెకు కాన్పు చేశారు. పాప జన్మించింది. ఈ క్రమంలో శిశువు ఉమ్మనీరు తాగిందని, వెంటనే కొత్తగూడెం తరలించాలన్నారు. కొత్తగూడెం తరలించగా అక్కడ వైద్యులు పరిక్షించి శిశువు మృతి చెందినట్టు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు పాప మృతదేహంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన తెలిపారు. పాపమృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది లా ఉండగా రెండు నెలల క్రితం కూడా ఇదే రీతిలో శిశువు జన్మించి మృతి చెందిన ఘటన గుర్తు చేసుక ఉంటూ మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# ఈవిఎం స్ట్రాంగ్ రూం పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**పాల్వంచ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో శాసన సభ ఎన్నికల ఈవిఎం భద్రపచేందుకు స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్‌పి డాక్టర్ వినీత్‌లు గురువారం పరిశీలించారు. కళాశాలలోని అన్ని గదులను పరిశీలించారు. గత శాసన సభ ఎన్నికల సందర్భంగా ఈ కళాశాలలో స్ట్రాంగ్ రూం ఏర్పాటుతో పాటు ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేశారు. ఆ ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. నవంబర్ 30 పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలోని ఈవిఎంలను పటిష్ట భద్రతతో పాటు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు తదితర అంశాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఇఇ బింలా, పిఆర్ ఇఇ శ్రీనివాసరావు, కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి శిరీష, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.